సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 27 డిసెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 66

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్


☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బ.ద్వాదశి రా.1.07 వరకు, విశాఖ రా.7.48, వర్జ్యం రా.12.09 నుంచి 1.54 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు



### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

# ఇక లేరు

● ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ కన్నుమూత ● దేశ ప్రధానిగా 10 ఏళ్లు సేవలందించిన మన్మోహన్ సింగ్ ● మాజీ ప్రధాని పీవీ ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్ కీలక పాత్ర

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తుది శ్వాస విడిచారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ క్రితం కన్నుమూశారు.

వివరాలు-6లో

### స్వామిత్వ పథకం కింద ఆస్తి యజమానులకు

# ప్రాపర్టీ కార్డుల పంపిణీ

● 92% లక్ష్యంగా గ్రామాల్లో డ్రోన్ సర్వే ఇప్పటికే పూర్తి ● దాదాపు 2.2 కోట్ల ప్రాపర్టీ కార్డులు సిద్ధం ● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ చేయనున్న ప్రధాన మంత్రి ● సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సమీక్షించిన మోదీ ● గ్రామీణ భారత ఆర్థిక ప్రగతిని పెంపొందించడమే పథక లక్ష్యం ● ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

వివరాలు-6లో





5లో

### ఫ్లాట్‌గా ముగిసిన

## సూచీలు

● 0.39 పాయింట్ల నష్టం
● నిఫ్టీ 22 పాయింట్ల లాభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఆటో, ఫైనాన్స్ రంగ షేర్ల కొనుగోళ్ల మద్దతుతో కాసేపు రాణించాయి.

### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్న

## మంగళగిరి బాలిక

వీర బాలల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని మాత్రవు జెస్సీ రాజ్ క్రీడల విభాగంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అరుదైన అవార్డును అందుకున్నారు.



2లో

## బ్రిటన్ రాజుగా విలియం?

● క్యాన్సర్‌తో కోడలితో ఛార్లెస్-3 మీటింగ్ ● బ్రిటన్ రాజు ఛార్లెస్ ఆరోగ్యం క్షీణిస్తున్నందుకేనని ఊహాగానాలు బ్రిటన్ ● బ్రిటన్ రాజు మూడో ఛార్లెస్ తన కుమారుడిని, కోడల్ని రాజు, రాణిగా పట్టాభిషేకం చేయించనున్నారా?



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ట్రూ అప్ ఛార్జీల కర్త.. కర్మ.. క్రియ..

# అంతా జగనే

● జగన్ పాపాలు.. రాష్ట్రానికి శాపాలు
● మంత్రి అచ్చెన్నాయుడు విమర్శ



2లో

## ప్రధానమంత్రి సూర్య ఘర్




2లో

● వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించిన ప్రధాని ● సోలార్ రూఫ్ టాప్ సామర్థ్యంలో వాటాను పెంచాలి

దేశవ్యాప్తంగా 2026-27 వరకు అమలు చేస్తున్నప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు పెద్దఎత్తున వినియోగించుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.

### పెన్షన్ల పంపిణీలో


# కీలక మార్పు

### ప్రభుత్వం తాజా నిర్ణయం..!



2లో

## అంతా ఇంతే!




న్యూ ఇయర్ గిఫ్ట్ కింద నిధులు ఎక్కువ ఇవ్వమని అడిగారా సార్

### విశాఖపట్నం నుంచి శంషాబాద్

## హైస్పీడ్ ట్రాక్



3లో

సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య ప్రస్తుతం రైళ్లకు అత్యధిక డిమాండ్ ఉంటోంది. ఈ మార్గం కూడా ఎప్పుడూ రద్దీగా ఉంటోంది. రద్దీని నియంత్రించలేక కొన్ని రైళ్లను అధికారులు నల్గొండ, పిడుగురాళ్ల, గుంటూరు మీదుగా నడిపిస్తున్నారు. టికెట్లు దొరకడం గగనం అవుతోంది. విశాఖపట్నం నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి హైస్పీడ్ ట్రాక్ కోసం సర్వే జరుగుతోంది.

### విద్యుత్ ఛార్జీల పెంపు

# పాపం జగన్‌దే

● వర్ల రామయ్య ● ఎవరి మీద ధర్నా చేస్తారంటూ ప్రశ్న



2లో

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మరోసారి మండిపడ్డారు. గురువారం అమరావతిలో వర్ల రామయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన అంతా అవినీతిమయమని అభివర్ణించారు. ఆయన మాట్లాడే ప్రతి మాట అబద్ధాల మూట అని పేరుకున్నారు. వైఎస్ జగన్ అవినీతి వలన ప్రజలపై రూ. లక్షా 29 వేల కోట్లు విద్యుత్ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటుతో

## జిల్లాకు మహర్దశ



3లో

● కంపెనీ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు ● 95 వేల కోట్ల పెట్టుబడితో కంపెనీ ఏర్పాటు కావడం రాష్ట్ర చరిత్రలోనే గొప్ప విషయం ● బిపిసిఎల్‌తో పారిశ్రామికంగా జిల్లా స్వరూపమే మారిపోతోంది ● దాంతోపాటు 15 అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో నిర్యుద్యోగ సమస్యకు పరిష్కారం ● మరిన్ని కంపెనీలు జిల్లాకు తెచ్చేందుకు కృషి చేస్తా : ఎంపీ వేమిరెడ్డి

# రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్న మంగళగిరి బాలిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వీర బాలల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని మాత్రవు జెస్సీ రాజ్ క్రీడల విభాగంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అరుదైన అవార్డును అందుకున్నారు.
కేంద్ర ప్రభుత్వం సాహస బాలలను గౌరవించాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా డిసెంబరు 26న ప్రధాన మంత్రి బాల పురస్కార్ అవార్డులను ప్రధానం చేస్తోంది. 2024వ సంవత్సరానికి ఎంపికైన బాలల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన జెస్సీ రాజ్ ఉన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన సురేష్, రాధ దంపతుల కుమార్తె ఈ జెస్సీ రాజ్. ఈ అవార్డుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన కేంద్ర స్థాయి కమిటీ జెస్సీ రాజన్ను అవార్డు కోసం ఎంపిక చేశారు.
క్రీడల విభాగంలో న్యూజీల్యాండ్లో జరిగిన ప్రపంత్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీలో భారత దేశం తరవున పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకం సాధించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన జెస్సీ రాజ్కు ప్రధాన మంత్రి బాల పురస్కార అవార్డు దక్కింది.
అవార్డు అందుకున్న సందర్భంగా బాలికను, ఆమె తల్లిదండ్రులను గుంటూరు జిల్లా కలెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్లు అభినందించారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు పొందనున్నారు.





# ప్రధానమంత్రి సూర్య ఘర్

## ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించిన ప్రధాని ● సోలార్ రూఫ్ టాప్ సామర్థ్యంలో వాటాను పెంచాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశవ్యాప్తంగా 2026-27 వరకు అమలు చేస్తున్నప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు పెద్దఎత్తున వినియోగించుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఢిల్లీ నుండి ఆయన దేశవ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు,జాతీయ రహదారుల నిర్మాణం,మినరల్ బ్లాకుల వేలం,ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన అమలుకు సంబంధించి ప్రగతి అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల తో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి మాట్లాడుతూ సోలార్ రూఫ్టాప్ సామర్ధ్యంలో వాటాను పెంచడానికి మరియు నివాస గృహాలు వారి స్వంత విద్యుత్ను ఉత్పత్తి చేసి సాధికారత కల్పించడానికి 29 ఫిబ్రవరి,2024న ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను భారత ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు.
దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని రూ.75,021 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ () మరియు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (లు)అమలు చేస్తాయని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీ (డిస్కమ్‌లు లేదా పవర్,ఎనర్జీ డిపార్ట్మెంట్లు సందర్భానుసారంగా) రాష్ట్రం,యుటి స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలుగా ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.
ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా నెట్ మీటర్ల లభ్యత సకాలంలో ఇన్‌స్టాలేషన్‌లను తనిఖీ చేయడం మరియు ప్రారంభించడం,వెండర్ రిజిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్,సోలారైజింగ్ కోసం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్వర్జెన్స్ వంటి అనేక సులభతరమైన అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈపథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి పెద్దఎత్తున ఈపథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఎలా పనిచేస్తుందంటే? 2 సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60% మరియు 2 నుండి 3 సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40% సబ్సిడీని అందిస్తుంది.
సబ్సిడీని 3 కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు.ప్రస్తుత బెంచ్‌మార్క్ ధరల ప్రకారం, దీని అర్థం 1 సిస్టమ్‌కు రూ.30,000,2 సిస్టమ్‌లకు రూ. 60,000 మరియు 3 లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు రూ.78,000 సబ్సిడీ లభిస్తుంది.
సూర్యఘర్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు అర్హులు?
దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి.సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇంటిని కలిగి ఉండాలి.ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి.సౌర ఫలకాల కోసం గృహస్థులు మరే ఇతర సబ్సిడీని పొంది ఉండకూడదు.
పియం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కోసం ఎలా దరఖాస్తు చేయాలి?
ముందుగా,ఆసక్తిగల వినియోగదారు జాతీయ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి .రాష్ట్రాన్ని మరియు విద్యుత్ పంపిణీ సంస్థను ఎంచుకోవడం ద్వారా ఇది జరగాలి.నేషనల్ పోర్టల్ తగిన సిస్టమ్ సైజులు,బెనిఫిట్స్ కాలిక్యులేటర్,వెండర్ రేటింగ్ మొదలైన సంబంధిత సమాచారాన్ని అందించడం ద్వారా గృహాలకు సహాయం చేస్తుంది.వినియోగదారులు తాము ఇన్‌స్టాల్ చేసుకోవాలనుకుంటున్న రూఫ్ టాప్ సోలార్ యూనిట్‌ను వెండర్‌ను ఎంచుకోవచ్చు.
ఈ వీడియో సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ హైదరాబాదు నుండి వర్చువల్ గా పాల్గొన్నారు.అమరావతి రాష్ట్ర సచివాలయం నుండి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతి లాల్ దండే,ఆర్థికశాఖ కార్యదర్శి జానకి,గనుల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో కీలక మార్పు

## ప్రభుత్వం తాజా నిర్ణయం..!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ ను ప్రభుత్వం రూ 4 వేలకు పెంచి అమలు చేస్తోంది. ప్రతీ నెలా ఒకటో తేదీనే ఇంటి వద్ద కు వెళ్లి పెన్షన్ అందిస్తున్నారు. అనర్హులకు పెన్షన్ల పైన అధ్యయనం జరుగుతోంది. అర్హులకు కోత ఉండదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇదే సమయంలో జనవరి 1న పంపిణీ చేయాల్సిన పెన్షన్ల పైన ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది.
ప్రభుత్వ తాజా నిర్ణయం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కేటగిరీల పెన్షన్లు పెంచి అమలు చేస్తోంది. గత ప్రభుత్వం ప్రతీ నెలా ఒకటో తేదీన వాలంటీర్ల ద్వారా ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేసేది. కూటమి ప్రభుత్వం వాలంటీర్ల స్థానంలో సచివాలయ సిబ్బందితోనే ప్రతీ ఇంటికి ఒకటో తేదీనే అందేలా అమలు చేస్తోంది. ప్రతీ నెలా ఒకటో తేదీన సీఎం చంద్రబాబు సహా, మంత్రు లు..ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఒకటో తేదీ సెలవు ఉంటే ముందు రోజునే పెన్షన్ల పంపిణీ చేసేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేస్తోంది.
పెన్షన్లు పెంపు – అమలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. ఇందులో భాగంగా వృాఎద్దులు, వితంతవులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు నెలకు 4000, దివ్యాంగులకు 6,000, కిడ్నీ, తలసీమియా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, పూర్తి స్థాయి వైకల్యం ఉన్న వారికి నెలకు రూ, 15,000లకు పెంచి పంపిణీ చేస్తోంది.
ప్రస్తుతం ప్రతి నెలా 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.2,700 కోట్లను ఖర్చు చేస్తోంది.
పల్నాడుకు సీఎం జనవరి 1న పంపిణీ చేయాల్సిన పెన్షన్లను ఈ నెల 31వ తేదీనే అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. జనవరి 1 వ తేదీ ఇచ్చే ఫించను డిసెంబర్ 31 కి మార్పు చేసి.. అదే రోజు పంపిణీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. జనవరి 1 కొత్త సంవత్సరం కావటంతో ముందుగానే పంపిణీ గురించి కసరత్తు జరుగుతోందని సమాచారం. ఈ మేరకు డిసెంబర్ 30 వ తేదీ న బ్యాంక్ లో డబ్బులు జమ చేయాల్సి ఉంటుంది. ఈ సారి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పల్నాడు జిల్లా నర్సరావుపేటలో పాల్గొనాలని నిర్ణయించారు.

## ట్రూ అప్ ఛార్జీల కర్త.. కర్మ.. క్రియ..


# అంతా జగనే

● జగన్ పాపాలు.. రాష్టానికి శాపాలు
● మంత్రి అచ్చెన్నాయుడు విమర్శ



అమరావతి: మాజీ సీఎం జగన్ చేసిన పాపాలు.. నేడు రాష్ట్రానికి శాపాలుగా మారాయని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో విద్యుత్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెరుగుదలకు జగనే కారణమన్నారు. ట్రూ అప్ ఛార్జీల కర్త.. కర్మ.. క్రియ.. అంతా జగనే అని అన్నారు. ప్రజలపై భారం మోపి.. ధర్నాలు, ర్యాలీలు చేయడం సిగ్గుచేటన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ.5కే వస్తున్నా జగన్ కొనలేదన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి యూనిట్ విద్యుత్ రూ.8కి కొనుగోలు చేశారని ఆరోపించారు.

# పల్నాడు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన ఖరారు..



ఈ నెల 31న నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో పర్యటన..పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న ఏపీ సీఎం.. ఒంగోలు: పల్నాడు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారు అయ్యింది.. ఈ నెల 31న నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు సీఎం చంద్రబాబు.. అనంతరం కోటప్పకొండ త్రికోటేస్వర స్వామిని దర్శించుకోనున్నారు.. ఈ నేపథ్యంలో యల్లమంద వద్ద సభా వేదిక ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.. మొత్తంగా పల్నాడు జిల్లాలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరు కానున్నారు.. నిజానికి జనవరి ఒకటో తేదీన, నూతన సంవత్సర వేడుకల్లో భాగంతో పాటు ,పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో కూడా సీఎం చంద్రబాబు పాల్గొంటారని , ముందుగా ప్రచారం జరిగింది.. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని పులిపాడు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు అన్న ప్రచారంతో దానికి సంబంధించిన ఏర్పాట్లు చేస్తుండగా.. సీఎం పర్యటనలో మార్పు చోటుచేసుకుంది.జనవరి 1వ తేదీన, పెన్షన్ పంపిణీ కార్యక్రమం ,పులిపాడు గ్రామంలో కాకుండా, నరసరావుపేట నియోజకవర్గం, రొంపిచర్ల మండలం అన్నారంలో సీఎం పర్యటిస్తారు అన్న ప్రచారం జరిగింది.. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే, నరసరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు కాబట్టి, బీసీ నియోజకవర్గంలో పెన్షన్లు పంపిణీ చేయాలన్న ఆలోచనతో, నాయకులు కార్యక్రమాన్ని అక్కడికి మార్చారనేది జరిగిన ప్రచారం.. అక్కడే గ్రామ సభతో పాటు పెన్షన్లు పంపిణీ చేస్తారని ,అధికారులు భావించారు.. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ ప్రచారానికి మళ్లీ ఈరోజు మరొక మార్పు జరిగింది.. తాజాగా నరసరావుపేట మండలం ,ఎలమంద గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటిస్తారని అక్కడే పెన్షన్ల పంపిణీ చేస్తారని ప్రచారం జరుగుతుంది.. దీనికి తోడు జనవరి ఒకటో తేదీనకాకుండా, పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని డిసెంబర్ 31 ఉదయాన్నే ,పూర్తి చేయాలన్న ఆలోచనతో, అటు సీఎం కార్యాలయం ,ఇటు టిడిపి నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఎల్లమంద గ్రామంలో పర్యటించారు.. అక్కడ హెలిప్యాడ్ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు, సభా వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలన్న అంశంపై కూడా సమీక్ష జరిపారు.

# కళాకారుడు హత్య కేసులో నిందితులు అరెస్ట్

డిఎస్పీ యం.ఆర్ కృష్ణమోహన్



గాలివీడు, మేజర్ న్యూస్; అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని బోరెడ్డిగారిపల్లి వద్ద గత రెండు రోజుల క్రితం కళాకారుడు సత్యన్న అలియాస్ వెంకటరమణ హత్యకేసులో ఏ1 తండ్రి వెంకటరమణారెడ్డి,ఏ2,ఏ3 కుమారులు శివశంకర్ రెడ్డి,రామాంజులు రెడ్డి లను గురువారం గరుగుపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసినట్లు రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్ కృాఎష్ణమోహన్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని బోరెడ్డిగారిపల్లి గ్రామ కస్పాలో పెద్ద ఖర్మ సందర్భంగా కీచకవధ వీధి నటకం ప్రదర్శించారు.ఆసందర్భంలో వెంకట్రామిరెడ్డి కీచకుని పాత్ర పోషించగా,తలారి పాత్రలో సత్యన్న అలియాస్ వెంకటరమణ పోషించారు.నాటకం ప్రదర్శించే సందర్భంలో ఇరువురి మధ్య మనస్పర్థల కారణంగా గొడవ మొదలయ్యింది.ఈ గొడవ విషయంలో గ్రామంలో ఉన్న పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు.గొడవ సద్దుమణగకపోవడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం హెచ్చుమీరి నాటకం మాధ్యలోనే ఆపివేశారు.ఈక్రమంలో సత్యన్న, రామణారెడ్డిలు తిరుగుప్రయణం అయ్యి బోరెడ్డిగారిపల్లి బస్ స్టాప్ వద్దకు రాగానే కోపం పెంచుకున్న వెంకటరమణారెడ్డి సత్యన్న తలపై బండరయితో బలంగా కొట్టడంతో సత్యన్న అక్కడికక్కడే మృాఎతి చెందాడు.వెంటనే ముద్దాయి వెంకటరమణా రెడ్డి తన కుమారులకు ఫోన్ చేసి సంఘటన స్థలానికి పిలిపించుకుని తమ సొంత ఆటోలో సత్యన్న మృాఎతదేహాన్ని వేసుకుని సమీపంలోని మంగళపల్లి గుట్టవద్ద పడవేసినట్లు,ఈహత్యను తామే చేసినట్లుగా ముద్దాయిలు డీఎస్పీ ఎదుట అంగీకరించారు. మృాఎతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ముద్దాయిలను కోర్టుకు హాజరుపర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.ఈకేసులో ఎలాంటి సందేహాలకు తావులేకుండా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ఆదేశాల మేరకు పారదర్శకంగా ఈ కేసును ఛేదించిన లక్కిరెడ్డిపల్లి సి.ఐ కొండారెడ్డి,ఎస్సై రామకృాఎష్ణలను అభినందించారు. ఈకార్యక్రమంలో లక్కిరెడ్డి పల్లి సీ.ఐ కొండారెడ్డి,ఎస్సై రామకృాఎష్ణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్‌దే

● వర్ల రామయ్య ● ఎవరి మీద ధర్నా చేస్తారంటూ ప్రశ్న

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మరోసారి మండిపడ్డారు. గురువారం అమరావతిలో వర్ల రామయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన అంతా అవినీతిమయమని అభివర్ణించారు. ఆయన మాట్లాడే ప్రతి మాట అబద్ధాల మూట అని పేర్కొన్నారు. వైఎస్ జగన్ అవినీతి వలన ప్రజలపై రూ. లక్షా 29 వేల కోట్లు విద్యుత్ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యుత్ ఛార్జీల పెంపు పాపం.. జగన్ రెడ్డిదేనని ఆయన స్పష్టం చేశారు. దీనిపై చర్చకు వచ్చే ధైర్యం ఉందా? అంటూ వైఎస్ జగన్‌కు వర్ల రామయ్య సవాల్ విసిరారు.
ఎవరి మీద ధర్నా చేస్తావంటూ సూటి ప్రశ్న..
వైఎస్ జగన్ ధర్నా చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై వర్ల రామయ్య మండిపడ్డారు. ఎవరి మీద ధర్నా చేస్తావు నువ్వు అంటూ జగన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. మీరు చేసిన అవినీతి పరిపాలన మీద ధర్నా చేసుకుంటావా? అంటూ వైసీపీ అధినేతను ఈ సందర్భంగా నిలదీశారు. మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి చెందిన నాసిరకం బొగ్గు కొనుగోళ్ల వలనే జన్ కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని గుర్తు చేశారు. మొత్తంగా 1,29,503 కోట్ల నష్టంతో.. నేడు ప్రజలపై ఈ విద్యుత్ భారం పడిందన్నారు. మీ పాలనలో ఏదైనా ఒక్క కొత్త విద్యుత్ ప్లాంట్ ప్రారంభించారా? అంటూ జగన్ రెడ్డిని బల్లగుద్ది మరి ప్రశ్నించారు. విద్యుత్ వెలుగులకు ఆద్యుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడని ఈ సందర్భంగా వర్ల రామయ్య గుర్తు చేశారు. 1995 2024 చంద్రబాబు పాలనలో 5 మెగావాట్ల విద్యుత్ ఉత్తత్పిని పెంచారన్నారు. అలాగే రాష్ట్ర విభజన అనంతరం అంటే.. 2014 –2019లో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9,463 మెగావాట్లు పెంచారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో చంద్రబాబు పెంచిన విద్యుత్ ఉత్పత్తే 15 వేల మెగావాట్లని ఈ సందర్భంగా వర్ల రామయ్య వివరించారు.
బహిరంగ చర్చకు సవాల్..
రాష్ట వ్యాప్తంగా 21 లక్షల వీధి దీపాలను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని తెలిపారు. మీ ఐదేళ్ల పాలనలో ఒక్క వీధి దీపమైన పెట్టారా? దీనిపై బహిరంగ చర్చకు వస్తారా? అంటూ మరోసారి జగన్ రెడ్డికి వర్ల రామయ్య సూటిగా సవాల్ విసిరారు. 1998లో ఏపీలో విద్యుత్ సంస్కరణల చట్టం తీసుకు వచ్చిందే చంద్రబాబు నాయుడన్నారు.
ఇది మీ పాపం కాదని చెప్పే ధైర్యం ఉందా?
అయితే మీ పాపాన్ని నాడు ఏసు ప్రభువు శిలువ మోసినట్లు నేడు చంద్రబాబు మోస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో.. మీరు తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. నాడు మీరు మార్కెట్‌లో విచ్చలవిడిగా విద్యుత్ కొనుగోళ్లు చేసి 2022-23లో రూ. 6,072 కోట్లు, 2023-24 లో రూ. 9,412 కోట్లు ప్రజలపై భారం మోపింది.. మీరు కాదా జగన్ రెడ్డి ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మీ పాపం కాదని చెప్పే ధైర్యం మీకు ఉందా? అని వైసీపీ అధినేతను ఆయన ప్రశ్నించారు.
ఆర్కే రోజా వ్యాఖ్యలపై స్పందించిన వర్ల రామయ్య..
ఇక మాజీ మంత్రి ఆర్కే రోజా సైతం.. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌రెడ్డిని బిజినెస్ మ్యాన్, ఫ్యామిలీ మ్యాన్‌గా సక్సెస్ అయ్యారంటూ చేసిన వ్యాఖ్యలపై వర్ల రామయ్య తనదైన శైలిలో స్పందించారు. అవునండి వైఎస్ జగన్ మంచి బిజినెస్ చేసి రూ. 43 వేల కోట్ల ప్రజాధనం కొట్టేశారని సీబీఐ సైతం చెప్పిందని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు.
తల్లిని, చెల్లిని, బాబాయి కూతుర్ని, బాబాయిని, బామ్మర్థులను కాదన్న ఈయన ఏ విధంగా ఫ్యామిలీ మెన్ ? అంటూ ఆర్కే రోజా చేసిన వ్యాఖ్యలపై సందేహం వ్యక్తం చేశారు. ఫ్యామిలీ అంటే జగన్ రెడ్డి, ఆయన భార్య భారతీ రెడ్డిగారేనా? అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఫ్యామిలీ అంటే చంద్రబాబు ఫ్యామిలా ఉండాలని వర్ల రామయ్య ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు సూచించారు.

# మాజీ సీఎం జగన్ ప్రజాదర్బార్

● పులివెందులలో ప్రారంభం ● ప్రజల నుంచి వినతుల స్వీకరణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇది వరకే ఏపీలోని కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటును ప్రకటించారు. ఆయా రంగాల వారీగా నిరసన కార్యక్రమాలు, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఇది వరకే నిర్ణయించారు. తాను మాత్రం సంక్రాంతి తర్వాత ప్రజల్లో ఉంటానని, ప్రజల సమస్యల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తానని చెప్పారు. అయితే ప్రస్తుతం కడప జిల్లా పర్యటనలో ఉన్న జగన్ పులివెందులలో ప్రజాదర్బారు ప్రారంభించారు. పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్నారు. జగన్ను కలిసేందుకు అటు రాయలసీమ జిల్లాల నుంచి, ఇటు కడప జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలి వస్తున్నారు. క్రిస్మస్ సెలబ్రేషన్స్ ను బుధవారం పులివెందులలోనే జరువుకున్నారు. తన కుటుంబంతో కలిసి పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్ను కట్ చేయడంతో పాటు నూతన సంవత్సరం క్యాలెండర్ను కూడా జగన్ ఆవిష్కరించారు. అదే రోజు కోదండ రాముడి గుడికెళ్లారు. లింగంపల్లి మండలం తాతిరెడ్డిపల్లిలోని కోదండరాముడి విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం పూజారులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పిచ్చి తుగ్లక్ చర్యల్లో జగన్ రెడ్డి మరో మైలురాయి దాటారు

● తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారు ● సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి ● జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యింది ● రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారు ● నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు ● జగన్ హయాంలోనే వసూళ్లకు అనుమతి కోరిన డిస్కంలు ● వాయిదా వేస్తూ... కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి: తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. 2019 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోనాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ రెడ్డి విద్యుత్ లోటును సృాఎష్టించినట్లు చెప్పారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల వునరుత్పాదక విద్యుత్ ను రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు.విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చల విడిగా విజయసాయి రెడ్డి అండ్ కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి వునాది వేశారన్నారు. యూనిట్ ధర రూ. 5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంవుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింవు, స్వార్థ రాజకీయాలే కారణమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు.అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 2021-2022 కి ఆమోదించిన - రూ. 3,082 కోట్లను జగన్ రెడ్డి హయాంలోనే వేసి ప్రజల రక్తం తాగారని విమర్శించారు. తరువాత 2022-2023 కి ఆమోదించిన - రూ. 6,073 కోట్లను, 2023-2024 కి ఆమోదించిన - రూ. 9,412 కోట్లను జగన్ రెడ్డి హయాంలోనే ప్రజలపై విధించాల్సి ఉండగా... ఎన్నికల ముందు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని వాయిదాల పర్వంతో కమిషన్ రద్దు అయ్యే వారం ముందు ఆమోదం తెలిపినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. జగన్ రెడ్డి గద్దె దిగినా గానీ ఆయన చేసిన పాపాల కారణంగా ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిపాదించిన విద్యుత్ చార్జీల పెంపు పై ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేయాలని జగన్ పిలుపునివ్వడం తుగ్లక్ చర్య కాదా అని మంత్రి రవి కుమార్ ప్రశ్నించారు.




# సోషల్ మీడియాపై పలు ప్రాంతాలలో ఫ్లెక్సీలు

- మంచి కోసమే సోషల్ మీడియా అంటూ నినాదాలు
- అందర్నీ ఆలోచింప చేస్తున్న హొర్డింగ్స్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపిలో సోషల్ మీడియా పోస్టింగ్స్‌పై రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీల మధ్య చాలా పెద్ద ఎత్తున వివాదం నడుస్తోంది. సోషల్ మీడియాను వ్యక్తిగత దూషణలకు, దుష్ప్రచారాలకు, మహిళలను అవమానించడానికి ఉపయోగిస్తున్నారని అధికార ఎన్డీఏ కూటమి తీవ్ర చర్యలకు దిగింది. ప్రభుత్వాలను అస్థిర పరిచే కుట్రలకు కూడా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియా పోస్టింగ్స్ విషయంలో కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్న వాదన తెరపైకి వచ్చింది. దీనికి కేంద్ర మంత్రుల నుంచి కూడా మద్దతు లభిస్తుంది. ఈ క్రమంలోనే రాజధానిలో వెలసిన పెద్ద పెద్ద బ్యానర్లు, ఫ్లెక్సలపై ఆసక్తి కర చర్చ నడుస్తోంది. చెడు వినవద్దు, చెడు చూడవద్దు, చెడు కనవద్దు అన్న మూడు కోతుల బొమ్మల గురించి అందరికి తెలిసింది. ఈ మూడు కోతుల బొమ్మను అనేక చోట్ల ఏర్పాటు చేస్తుంటారు. ఇప్పుడే అదే బొమ్మను ఉపయోగించి సోషల్ మీడియాలో చెడు ప్రచారం వద్దంటూ ఈ ఫ్లెక్సలను ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాను మన మంచి కోసం వాడుదాం అంటూ వెలసిన ఫ్లెక్సలు అందరిని ఆలోచింప చేస్తున్నాయి. అసత్య ప్రచారాలకు దూషణలకు స్వస్తి పలుకుదాం అంటూ కూడా ఈ ఫ్లెక్సీల్లో పెట్టారు. అయితే వీటిని ఎవరూ ఏర్పాటు చేశారన్నఅన్న అంశంపై స్పష్టత లేదు. అమరావతి రాజధానిలో పాటు విజయవాడ నగరంలో ఈ ఫ్లెక్సీలు వెలిశాయి. అయితే ప్రభుత్వం చట్టం తీసుకురావడానికి ముందే ప్రజల్లో అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు స్థానికులు ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఫ్లెక్సలు పెట్టి ఉంటాయర్న భావన వ్యక్తం అవుతోంది. ఏది ఏమైనా మూడు కోతుల బొమ్మలతో సోషల్ మీడియాలో చెడు ప్రచారం వద్దన్న ఫ్లెక్సలు మాత్రం టాక్ ఆవ్ ది టౌన్‌గా మారాయి.

### సంక్రాంతికి మార్కెట్ యార్డ్ కమిటీల నియామకానికి

# సీఎం చంద్రబాబు శ్రీకారం

- ఏఎంసీ చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు
- క్షేత్ర స్థాయిలో 10 వేల పదవులు దక్కే అవకాశం
- కూటమి నేతలకు కొత్త సంవత్సరం బహుమతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలకు కొత్త సంవత్సరం ఆరంభంలోనే నామినేటెడ్ పదవుల బహుమతి లభించనుంది. సహకార సంస్థలు, మార్కెట్ కమిటీల పదవులను జనవరిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ దాదాపు 10వేల పదవులు క్షేత్రస్థాయి నేతలకు దక్కనున్నాయి. వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలోపు వాటికి నామినేటెడ్ పాలక వర్గాలను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2,300 వ్యవసాయ సహకార సొసైటీలు ఉన్నాయి. వీటిలో ఒక్కోదానికి చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నామినేట్ చేయడం ద్వారా మొత్తం 6,900 మందికి అవకాశం లభించనుంది. వీటిలో ప్రత్యేకించి రిజర్వేషన్లు లేకపోయినా స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సామాజిక న్యాయం పాటించాలని సర్కారు సూచించింది. ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఖరారు చేసే బాధ్యతను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు. సంక్రాంతి నాటికి ఈ పదవులు భర్తీ చేయాలన్న యోచనలో ఉన్నారు. రెండోదశలో జిల్లా సహకార బ్యాంకులు, జిల్లా మార్కెటింగ్ సంస్థలకు కూడా ముగ్గురు సభ్యుల పాలక వర్గాలను నియమిస్తారు. తర్వాత రాష్ట్ర సహకార బ్యాంకు పాలక మండలిని ఖరారు చేసి నామినేట్ చేస్తారు. జిల్లా స్థాయి పదవులు ఆశిస్తున్న నేతలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. సహకార సంస్థల్లో వ్యవసాయేతర సంఘాల పదవులు కూడా భర్తీచేసే యోచనలో ప్రభుత్వం ఉంది. వందల సంఖ్యలో మత్స్యకార సొసైటీలకు కూడా నామినేటెడ్ పాలక వర్గాలు నియమించే కసరత్తును సహకార శాఖ చేపట్టింది. వీటినీ జనవరిలోనే భర్తీ చేసే అవకాశం ఉంది. గొర్రెల పెంపకందారుల సొసైటీల పాలక వర్గాల నియామకంపైనా ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలక వర్గాల నియామక కసరత్తు ప్రభుత్వ స్థాయిలో జరుగుతోంది. వీటికి ఎన్నికలు ఉండవు. రెండేళ్ల కాల పరిమితితో నామినేటెడ్ పాలక వర్గాలను నియమిస్తారు. రాష్ట్రంలో 222 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఒక్కో కమిటీలో చైట్కర్మన్‌తో కలిపి 15 మంది సభ్యులను నియమిస్తారు. ఈ కమిటీల చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రొటేషన్‌లో భాగంగా రెండేళ్ల తర్వాత ఇప్పుడు రిజర్వేషన్‌లో ఉన్న చైర్మన్ పదవులు జనరల్ అవుతాయి. ఇప్పుడు జనరల్‌లో ఉన్నవి రిజర్వేషన్‌లోకి వస్తాయి.



## మంత్రి భరత్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం హాజరయ్యారు. వధూవరులు శ్రీఆర్యాపాన్య, వెంకట శ్రీ నలిన్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటుతో జిల్లాకు మహర్దశ

- కంపెనీ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు
- సీఎం దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధిచెందుతోంది
- 95 వేల కోట్ల పెట్టుబడితో కంపెనీ ఏర్పాటు కావడం రాష్ట్ర చరిత్రలోనే గొప్ప విషయం
- బిపిసిఎల్‌తో పారిశ్రామికంగా జిల్లా స్వరూపమే మారిపోతోంది
- దాంతోపాటు 15 అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో నిర్యుద్యోగ సమస్యకు పరిష్కారం
- నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం నా అదృష్టం
- మరిన్ని కంపెనీలు జిల్లాకు తెచ్చేందుకు కృషి చేస్తా : ఎంపీ వేమిరెడ్డి



నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రామాయపట్నం సమీపంలో 95 వేల కోట్ల పెట్టుబడితో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటు కానుండటం చాలా సంతోషకర విషయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు అన్నారు. బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా స్వరూపం పూర్తిగా మారిపోతుందని వివరించారు. తాను ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. బీపీసీఎల్ పరిశ్రమ నెల్లూరు జిల్లాలో ఏర్పాటు అయ్యేలా శ్రమించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

చంద్రబాబు గారి మార్గ నిర్దేశంలో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా సాగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. ఆయన దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. అలాగే బీపీసీఎల్ కంపెనీ నెల్లూరు జిల్లాకు రావడంలో చొరవ చూపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారికి ఎంపీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిపిసిఎల్ ద్వారా జిల్లాలో పారిశ్రామికంగా ఎంతో మేలు జరుగుతుందని, కంపెనీ ఏర్పాటుతో ప్రత్యక్షంగా 5 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కంపెనీ నిర్మాణ సమయంలో దాదాపు 1 లక్ష మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. బిపిసిఎల్ కంపెనీ 5 వేల ఎకరాల్లో ఏర్పాటు కానుండగా.. తొలిగా ప్రాజెక్టు ముందస్తు కార్యకలాపాల కోసం 6100 కోట్లు కేటాయించారన్నారు. దశల వారీగా దాదాపు 95 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. నెల్లూరు జిల్లాలో ఉన్న వనరులను దృష్టిలో ఉంచుకుని ఇంత భారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులకు ఎంపీ వేమిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బిపిసిఎల్ కంపెనీతో పాటు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు.

**అనుబంధ పరిశ్రమలు...**

పెట్రోకెమికల్ ప్లాంట్, లూబ్రికెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్, ఫ్యుయల్ అడిటివ్స్, వ్యాక్స్ ప్రొడక్షన్, ఆఫాల్ట్ ప్రొడక్షన్, సర్ఫర్ రికవరీ ప్లాంట్, కెటలిస్ట్ మానుఫ్యాక్చరింగ్, రిఫైనరీ మెయింటెనెన్స్ సర్వీస్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్, ఎన్విరాన్‌మెంటల్ సర్వీస్, ట్యాంక్ మానుఫ్యాక్చరింగ్, పైప్ మానుఫ్యాక్చరింగ్, వాల్వ్ మానుఫ్యాక్చరింగ్, ఇన్సులేషన్ అండ్ రిఫ్రాక్టరీ సర్వీస్, లాజిస్టిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ వంటి 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పడి లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మరిన్ని పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఎంపీగా తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్న మంగళగిరి బాలిక




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వీర బాలల జాతీయ దినోత్సవాన్ని పురస్క రించుకొని నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని మాత్రపు జెస్సీ రాజ్ క్రీడల విభాగంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అరుదైన అవార్డును అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం సాహస బాలలను గౌరవించాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా డిసెంబరు 26న ప్రధాన మంత్రి బాల పురస్కార్ అవార్డులను ప్రధానం చేస్తోంది. 2024వ సంవత్సరానికి ఎంపికైన బాలల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన జెస్సీ రాజ్ ఉన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన సురేష్, రాధ దంపతుల కుమర్తె ఈ జెస్సీ రాజ్. ఈ అవార్డుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన కేంద్ర స్థాయి కమిటీ జెస్సీ రాజన్ను అవార్డు కోసం ఎంపిక చేశారు. క్రీడల విభాగంలో న్యూజీల్యాండ్లో జరిగిన ప్రపంచ్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీలో భారత దేశం తరపున పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకం సాధించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన జెస్సీ రాజ్కు ప్రధాన మంత్రి బాల పురస్కార అవార్డు దక్కింది. అవార్డు అందుకున్న సందర్భంగా బాలికను, ఆమె తల్లి దండ్రులను గుంటూరు జిల్లా కలెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్లు అభినందించారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు పొందనున్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.

## చెడు ప్రచారం వద్దు..

- రాజధాని ప్రాంతంలో చర్చనీయాంశమైన ఫ్లెక్సీలు
- సామాజిక మాధ్యమాల్లో విద్వేష పూరిత పోస్టులను కట్టడికి యత్నం
- కార్యాచరణ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం
- పజల నుంచి కూడా స్పందన




అమరావతి: సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించగా.. ప్రజల నుంచి కూడా స్పందన కనిపిస్తోంది. వ్యక్తిగత దూషణలకు, మహిళలను అవమానించడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్న వారిపై ఇటీవల పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. కేసులు పెట్టి కొందరిని జైలుకు పంపించారు. ఈ క్రమంలో రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చర్చకు దారి తీశాయి. సోషల్ మీడియాలో చెడు ప్రచారం వద్దంటూ... మూడు కోతుల బొమ్మలతో రాజధాని అమరావతితో పాటు గుంటూరు, విజయవాడ నగరాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అసత్య ప్రచారాలకు, దూషణలకు చెక్ పెడదామని నినాదాలను ప్రచారంలోకి తెస్తున్నారు.

'చెడు విషయాలు పోస్ట్ చేయొద్దు.. నైతికంగా పతనం కావొద్దు' అని ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిస్తున్నారు. అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాను మంచి కోసం వాడుదాం అంటూ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల ద్వారా చైతన్యం తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. అయితే వీటిని ఎవరు ఏర్పాటు చేశారనేదానిపై మాత్రం స్పష్టత రాలేదు. సోషల్ మీడియా పోస్టులపై ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావడానికి ముందే ప్రజల్లో అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి ఉంటాయని భావిస్తున్నారు.

# న్యూ ఇయర్ 2025 వేడుకలకు వేళైంది

- మార్గదర్శకాలు జారీ చేసిన విశాఖ సీపీ శంఖ బ్రత బాగ్చి




విశాఖపట్నం : నూతన సంవత్సరం వేడుకలకు యువత ముందుగానే ప్లాన్స్ చేసుకుంటుంటారు. ఎలా జరుపుకోవాలి? ఎక్కడికి వెళ్లాలి? అంటూ పెద్ద జాబితా సిద్ధం చేసుకుంటుంచారు. న్యూ ఇయర్ వస్తుందంటే యువతే కాదు వయస్సుతో సంబంధం లేకుండా అందరికీ వారి వారి ప్లానింగ్స్ ఉంటాయి. కొంతమంది కుటుంబ సభ్యులతో, మరికొందరు స్నేహితులతో, కొందరు ఇంట్లో సెలబ్రేట్ చేసుకోవాలని నిర్ణయం తీసుకుంటారు. ముఖ్యంగా ఈవెంట్స్‌కి వెళ్లి, హాయిగా కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించాలని అనుకునే వారు చాలా ఉంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు మార్గదర్శకాలు జారీ చేశారు. కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో హోటల్స్, క్లబ్స్, పబ్‌ల నిర్వహణకు సంబంధించి విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 నుంచి వచ్చే సంవత్సరం జనవరి 1 వరకు మార్గదర్శకాలు అమల్లో ఉంటాయని వెల్లడించారు.

**విశాఖ సీపీ శంఖ బ్రత బాగ్చి జారీ చేసిన మార్గదర్శకాలు :**

హోటళ్లు, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణకు రాత్రి ఒంటి గంట వరకే అనుమతి. ఈవెంట్లు నిర్వహించాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. ఏపీ పబ్లిక్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్-2013 ప్రకారం అన్ని ప్రవేశ, ఎగ్జిట్ పాయింట్లలో రికార్డింగ్ సౌకర్యం ఉన్న సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లోనూ రికార్డింగ్ సౌకర్యం ఉన్న సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. విశాఖపట్నంలోని నొవాటెల్ హోటల్ జంక్షన్, ఆర్‌కే బీచ్ , భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో 'షీ టీమ్స్' అందుబాటులో ఉంటాయి. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే సంప్రదించాలి. ఈవెంట్‌కు సంబంధించి కళాకారులు ధరించే దుస్తులు, చేసే నృత్యాలు, చర్యలు, మాటలు అన్నీ సముచితమైన దృక్పథంతో ఉండాలి. ఎలాంటి అశ్లీలత ఉండొద్దు. ఈవెంట్లలో అశ్లీలత, నిర్ణీత స్థాయి మించి శబ్దస్థాయి ఉండకూడదు. పైన పేర్కొన్న మార్గదర్శకాలను హోటళ్లు, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహకులు కచ్చితంగా పాటించాలని శంఖ బ్రత బాగ్చి ఆదేశించారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు

**ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకూ బ్రహ్మోత్సవాలు**



శ్రీశైలంః మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకూ జరుగుతాయి. 11 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల కోసం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా భక్తులు సేద తీరడానికి పలు చోట్ల చలువ పందిళ్లు వేస్తున్నారు. సంప్రదాయ బద్ధంగా పూజాధికాలు జరిపి గురువారం ఈ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం నర్సింహారెడ్డి, పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఆలయ మాడ వీధులు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఉద్యానవనాలు, దేవస్థాన సత్ర ప్రాంగణాలు, ఆరు బయలు ప్రదేశాలు మొదలైన చోట్ల ఈ చలువ పందిళ్లు వేస్తున్నారు. ఈ సందర్భంగా ఈఓ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వీలైనన్ని ఎక్కువ ప్రదేశాల్లో చలువ పందిళ్లు వేయాలని సూచించారు. అన్ని చోట్ల కూడా తగినంత విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

అలాగే మంచినీటి వసతి కూడా ఉండాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19న ప్రారంభం అవుతున్నా భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు.

కనుక బ్రహ్మోత్సవ ఏర్పాట్లన్నీ ఫిబ్రవరి మొదటి వారంలోపే పూర్తి కావాలని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# సోఫా చేరాల్సిందే అంబటి


- సీఎం రేవంత్ రెడ్డిని సినీ ప్రముఖులు కలిసిన తరువాత చేసిన ట్వీట్
- ఎవరి పేరునూ ప్రస్తావించని అంబటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలంగాణలో హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప2 విడుదల సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాల తర్వాత ఇవాళ టాలీవుడ్ పెద్దలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రభుత్వానికీ, టాలీవుడ్‌కూ మధ్య వచ్చిన గ్యాప్‌పై వీరు చర్చించారు. అయితే ప్రభుత్వం మాత్రం బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు విషయంలో మాత్రం తగ్గేది లేదని వీరికి తేల్చిచెప్పేసింది. దీంతో టాలీవుడ్ ప్రతినిధులు నిరాశగా వెనుదిరిగారు. అదే సమయంలో రాజకీయ ప్రత్యర్థులపై సెటై ర్లతో రెచ్చిపోతారనే పేరున్న వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎంట్రీ ఇచ్చారు. ఎక్స్ లో ఆయన ఓ సంచలన ట్వీట్ పెట్టారు. అయితే ఇందులో ఎవరి పేరూ పెట్టలేదు. అయినా అది ఎవరిని ఉద్దేశించి పెట్టారో మాత్రం ఎవరికైనా సులువుగా అర్థమవుతుంది. రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, టాలీవుడ్‌కు సలహా ఇస్తున్నట్లు ఉన్న ఈ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. అంబటి తన ట్వీట్ లో వ్యూహాత్మకంగా ఎవరి పేరూ ప్రస్తావించలేదు. కానీ పుష్ప 2 చిత్రంలో సోఫా సీన్ ను మాత్రం వాడుకున్నారు. పూర్తి పరిష్కారానికి సోఫా చేరా ల్సిందే! అంటూ వ్యాఖ్యానించారు. పుష్ప2 చిత్రంలోనూ హీరో అల్లు అర్జున్ తన ప్రత్యర్థుల్ని అనుకూలంగా మార్చునేందుకు డబ్బు కట్టలు పెట్టిన సోఫాల్ని పంపుతుంటాడు. దీన్ని పరో క్షంగా ప్రస్తావిస్తూ అంబటి ఈ ట్వీట్ చేసినట్లు అర్థమవుతోంది. అయితే దీనిపై ఇప్పటి వర కూ ఎవరూ స్పందించలేదు. కానీ రేవంత్-టాలీవుడ్ భేటీపైనే ఈ ట్వీట్ అయి ఉంటుందని తెలుస్తోంది. దీనికి కారణం గతంలో అల్లు అర్జున్‌కు మద్దతుగా అంబటి పెట్టిన ట్వీట్లే.

### విశాఖపట్నం నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి

# హైస్పీడ్ ట్రాక్ కోసం సర్వే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య ప్రస్తుతం రైళ్లకు అత్యధిక డిమాండ్ ఉంటోంది. ఈ మార్గం కూడా ఎప్పుడూ రద్దీగా ఉంటోంది. రద్దీని నియంత్రించలేక కొన్ని రైళ్లను అధికారులు నల్గొండ, పిడుగురాళ్ల, గుంటూరు మీదుగా నడిపిస్తున్నారు. టికెట్లు దొరకడం గగనం అవుతోంది. విశాఖపట్నం నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి హైస్పీడ్ ట్రాక్ కోసం సర్వే జరుగుతోంది. తాజాగా భద్రాచలం రోడ్డు నుంచి ఏపీలోని కొవ్వూరుకు నిర్మించే రైల్వేలైనుకు కేంద్రం పచ్చజెండా ఊపించింది. దీనివల్ల విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గుతోంది. విజయవాడ స్టేషన్ కు వచ్చే అవసరం లేకుండా కొన్ని రైళ్లు నేరుగా ఈ మార్గంలో ప్రయాణించి కాజీపేట మీదుగా సికింద్రాబాద్ చేరుకుంటాయి. ఇప్పటికే 57 కిలోమీటర్ల లైను అందుబాటులో ఉంది ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2155 కోట్లు కాగా 119 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైను నిర్మిస్తారు. ఇందులో 50 శాతం ఖర్చును చంద్రబాబు ప్రభుత్వం భరిస్తోంది. వాస్తవానికి ఈ లైను నిర్మాణంపై 1970 నుంచి చర్చలు నడుస్తూనే ఉన్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు అన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. సర్వేల పేరుతో కోట్లరూపాయలు మాత్రం ఖర్చుపెట్టారు. ఈ రైల్వే లైను నిర్మాణం వల్ల బొగ్గు రవాణా సులభం అవుతుంది. కొత్తగూడెం-సత్తుపల్లి మధ్య ఇప్పటికే 57 కిలోమీటర్ల రైల్వే లైను అందుబాటులో ఉంది. 2022లో రూ.990 కోట్లతో ఈ ట్రాక్ నిర్మాణం పూర్తయింది. విశాఖ, కాకినాడ పోర్టు నుంచి నాగ్ పూర్, భోపాల్ వైపు సరకు రవాణా చేయడానికి ఈ మార్గం చాలా వీలు కల్పిస్తుంది. 200 గ్రామాలకు సౌకర్యం కలుగుతుంది ఏపీ, తెలంగాణలోని గిరిజన ప్రాంతాలకు, ఏజెన్సీ ప్రాంతాలకు రైళ్లు అందుబాటులోకి వస్తాయి. దాదాపు 200 గ్రామాలకు ఈ సౌకర్యం వర్తిస్తుంది. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ మధ్య దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ప్రాజెక్టు నిర్మాణం త్వరలోనే ప్రారంభం కాబోతోంది. దాదాపు ఐదు సంవత్సరాల సమయంలో దీన్ని పూర్తిచేస్తారు. మూడు సంవత్సరాల్లోగా పూర్తిచేయాలని చంద్రబాబు ప్రభుత్వం కోరుతోంది. రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్ ప్రాజెక్టు మంజూరు చేసినందుకు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి

## సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు



హైదరాబాద్ః ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ హైదరాబాదులో పలు వివాహాలకు హాజరయ్యారు. మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు... ప్రముఖ వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ కుమారుడు శ్రీనిష్ పెళ్లిలోనూ సందడి చేశారు. నూతన వధూవరులు ఐశ్వర్య, శ్రీనిష్ లకు ఆశీస్సులు అందజేశారు. ఈ పెళ్లికి తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి వచ్చిన చంద్రబాబు... కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సతీసమేతంగా విచ్చేశారు. పవన్, అన్నా లెజినోవా దంపతులు నూతన వధూవరులకు దీవెనలు అందజేశారు.

సూర్య
సంపాదకీయం
విజయవాడ
శుక్రవారం
27 డిసెంబర్ 2024
editpage@suryaa.com



దేశంలోని అతిపెద్ద రెండో రాష్ట్రమైన మహారాష్ట్రంలో కమలవికాసంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి సహజంగానే జోష్ వస్తుంది. మోడీ హవా కొనసాగు..తోందనే సంకేతాలు ప్రజలకు బలంగా పంపినట్టవుతోంది. అయితే, నిజానికి బీజేపీ మహాయుతి కూటమికి లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాలేదు. ఈ కూటమిపై గట్టిగానే వ్యతిరేకత ఏర్పడింది. శివసేన, ఎన్సీపీ వంటి పార్టీలను బీజేపీ చీల్చిందనే వాదన సైతం ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో డిస్కషన్ కు వచ్చింది. ఈ క్రమంలోనే అనూహ్యంగా బీజేపీ కేంద్రనాయకత్వం రంగంలోకి దిగి ప్రభుత్వ ఏర్పాటులో ఏక్‌నాథ్ షిండేకు చాన్స్ ఇచ్చింది. నిజానికి ఏక్‌నాథ్ షిండేను తొలుత రాజకీయ వర్గాల్లో పార్టీ చీలిక నేతగానే గుర్తించారు. కానీ, బీజేపీ కేంద్రనాయకత్వ అంచనాల మేరకు శివసేన కార్యకర్తకు ముఖ్యమంత్రి పీఠం దక్కిందనే సంకేతాలను జనంలోకి బలంగా పంపారు. దానికి తోడు మరాఠా అస్తిత్వ నాయకుడి గానూ ఏక్ నాథ్ షిండే తన శక్తి మేరకు ప్రజల్లో విశ్వాసాన్ని చూర గొనే ప్రయత్నం చేశారు. దాంతో పాటు కమలనాథులు ఊహకు అందని రీతిలో అందరినీ ఏకతాటిపైకి నడపడంలో ముఖ్యమంత్రిగా

## మహా ఉద్ధండ రాజకీయాల్లో ఏక్‌నాథ్ కు స్థానం

ఏక్‌నాథ్ సఫలీకృతులయ్యారు. డిప్యూటీ సీఎంలుగా ఉన్న అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ ల సహకారంతో సీఎంగా తన మార్క్ ను క్రియేట్ చేసే ప్రయత్నం సమర్థవంతంగా చేశారు. రాజ్యాంగం ప్రకారం రాజ్యం శ్రేయోరాజ్య భావనను కలిగి ఉంటుంది.

అనగా తన రాజ్యంలోని ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలి. ఆ మేరకు ముఖ్యమంత్రిగా ఏక్ నాథ్ 'మహారాష్ట్ర' ప్రజలకు శ్రేయస్సు కలిగేలా మహిళలు, వృద్ధుల కోసం 'లడ్కీ బెహిన్' స్కీమ్ కింద ప్రతి నెలా రూ.1,500 అందజేయడం ప్రారంభించారు. డైరెక్ట్ గా లబ్ధిదారుల ఖాతాల్లోనే వాటిని జమచేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా నీటిఎద్దడి లేకుండా సమగ్రంగా క్షేత్రస్థాయిలో చర్యలకు పూనుకున్నారు. రైతాంగంపై నెగెటివ్ ఎఫెక్ట్ పడకుండా జాగ్రత్త వహించారు. దాంతో పాటు ఉల్లి రైతులపైన ఆంక్షలు ఎత్తేశారు. రైతు పెట్టుడికి అందించే సాయం 'కిసాన్ సమ్మాన్ యోజన' సాయం పెంపును గురించి ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఏక్ నాథ్ షిండే సం'క్షేమ' పాలనను కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కారు సైతం గుర్తించిందనే చెప్పొచ్చు. అందుకే ఏక్ నాథ్ షిండేను తమ కూటమి సీఎం అభ్యర్థిగా స్వయంగా పీఎం మోడీ ఎన్నికల సభలో ప్రకటించారు. బలమైన నాయకుడిగా షిండే ఎదిగిన తీరును అంచనా వేసిన బీజేపీ అధిష్టానం..ఈ మేరకు ప్రకటన చేసినట్టు తెలుస్తోంది. ఇక ఏక్ నాథ్ షిండే సైతం ఎన్నికల్లో పుణె, నాసిక్, థానే, షోలాపూర్, మరఠ్వాడా రీజియన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో బలంగా ప్రభావితం చేశారని ఫలితాలను బట్టి రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. తనకు ముఖ్యమంత్రిగా వచ్చిన అవకాశాన్ని ఏక్ నాథ్ షిండే వంద శాతం పర్ఫెక్ట్ గా ఉపయోగించుకున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉద్ధండులుగా పేరు గాంచిన రాజకీయ నాయకులున్న మహాక్షేత్రంలో ఏక్ నాథ్ షిండే తన ప్రస్థానాన్ని ఎఫెక్టివ్ గా ముందుకు తీసుకెళున్నట్టుగా స్పష్టంగా కనబడుతోంది. ఎలక్షన్స్ రిజల్ట్స్ తర్వాత అనూహ్యంగా ఫడ్నవీస్ ను బీజేపీ అధిష్టానం ముఖ్యమంత్రిని చేసినప్పటికీ... ఏక్ నాథ్ షిండేను డిప్యూటీ సీఎం చేయడం ..ఆయన బలమైన నాయకత్వానికి దక్కిన గౌరవమేనని భావించాలని రాజకీయ వర్గాల్లో టాక్.

## పారదర్శకత ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదం.

ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి కీలకం.అది స్వేచ్ఛగా, వివాదరహితంగా, నిఖార్సుగా జరిగితేనే ప్రజా ప్రభుత్వానికి ఓ అర్థం.అలా జరగాలి. జరిగినట్టు కనిపించాలి.అందుకు ఎన్నికల కమిషన్ పనితీరు,ఎన్నికల ప్రక్రియ సందేహాలకు అతీతంగా ఉండాలి.పారదర్శక విధానాల వల్ల వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుంది.ముగిసిన దశలో సైతం ఏ చిన్న అనుమానం ఎవరు వ్యక్తం చేసినా ఋజువులతో నివృత్తి చేసేలా వ్యవహరించాలి.అది ప్రజాస్వామ్య స్ఫూర్తి.

అయితే దురదృష్టవశాత్తూ ఎన్నికల మార్గదర్శకాల్లో ఎన్నికల కమిషన్ సిఫార్సు తో కేంద్రం తీసుకువచ్చిన మార్పులు ఆ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి.ఆ మార్పులు వల్ల ఇకపై జరిగేది ఏమిటంటే ఎన్నికల ప్రక్రియ లో నిఘాలో భాగంగా వాడే వెబ్ కెమెరా ఫుటేజ్ గానీ,సీసీ కెమెరా కవరేజీ గానీ సమాచారం గా అడిగినవాళ్ళకు ఇవ్వనక్కర లేదని.ఇలా ఇవ్వగలిగిన సమాచారాన్ని తొక్కిపట్టే నిబంధనలతో ఏం సాధిస్తున్నట్టు?మరింత సమాచారం అందజేస్తూ, అవసరమైనప్పుడు సాక్ష్యాధారాలను ఇవ్వడానికి రెడీ కావాల్సింది పోయి,అందుకు విరుద్ధంగా బిగుసుకుపోవడం ఎందుకు? ప్రక్రియ పై ఇప్పుడున్న పెద్ద సందేహాల్లో ఒకటి..పోలింగ్ ముగింపు దశలో ఒక్కసారిగా పెరుగుతున్న ఓటింగ్ శాతం గురించి.పొద్దల్లా జరిగిన శాతంతో చూస్తే, ముగింపు ఆఖరు దశలో జరిగిన శాతం అసాధారణంగా ఉండడం గురించి.అవసరమైన కెమెరా ఫుటేజ్ అందుబాటులో ఉంచడం ద్వారా తప్పేమీ జరగలేదని ఎన్నికల సంఘం నిరూపించొచ్చు.అలా ఇవ్వనేకూడదని అంటే తప్పేదో జరిగినట్లేనని ఎవరైనా భావిస్తారు.సకల సమాచారం లభ్యమయ్యే సమాచార విప్లవ శకంలో,ఉన్న సమాచారాన్ని కూడా దాచిపెడతాం అంటే ఏమిటర్థం?అది తాటిచెట్టు క్రింద పాలు తాగుతున్నట్టు కూడా కాదు,చెట్టెక్కి మరీ తాగుతున్నట్టు.అవి పాలే అని మనల్ని నమ్మమన్నట్టు.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.

# తప్పెవరిది...? ప్రభుత్వానిదా...? ప్రేక్షకుడిదా..?!



- పుష్పా-2 బెనిఫిట్ షో నేర్పిన గుణపాఠం ఎవరికి...?!
- అనుమతి నిరాకరించడంతో వెనక్కి తగ్గాల్సింది
- టీవీ ఛానళ్లలో హోరెత్తుతున్న వార్తాకథనాలు
- అదనపు షోలతో బెనిఫిట్ పొందుతోంది ఎవరు
- ప్రేక్షకులు కూడా వెనక్కి తగ్గాల్సిన పరిస్థితులు వచ్చేసాయ్

**వి.వి.వెంకటేశ్వరరావు**
**సీనియర్ జర్నలిస్టు - 63008 66637**

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్పా-2 బెనిఫిట్ షో నేర్పించిన గుణపాఠం ఎవరికో చర్చించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. గడచిన మూడు వారాలుగా... హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్రోడ్స్ సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట... రేవతి మరణం... శ్రీతేజ ఆస్పత్రిపాలు... పోలీసుల కేసు నమోదు... హీరో అల్లు అర్జున్ అరెస్టు... రిమాండ్.. విడుదల... కేసు ఉపసంహరించుకుంటానని ప్రకటించిన రేవతి భర్త భాస్కర్. ఇవే అంశాలు వార్తల్లో ప్రధానాంశాలుగా కనిపిస్తున్నాయి.. టీవీ ఛానళ్లలో వినిపిస్తునే ఉన్నాయి. వాస్తవానికి బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వడమే ఇక్కడ మొదటి అంశం. కోట్ల రూపాయల ఖర్చుపెట్టి తీసే సినిమారంగం వారికి బెనిఫిట్ షోలు వేసుకోవడానికి ప్రభుత్వం అర్ధరాత్రి సమయాల్లో అనుమతించడం... అక్కడ తలెత్తే పరిస్థితులకు కారకులు మేం కాదంటే.. మేం కాదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. సంధ్యా థియేటర్ లో ప్రదర్శించే బినిఫిట్షోకు హీరో అల్లు అర్జున్ హాజరవుతారన్న యాజమాన్యం లేఖపై స్థానిక చిక్కడపల్లి పోలీసులు అక్కడి తాజా పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అనుమతి నిరాకరించడంతో వెనక్కి తగ్గాల్సింది. కానీ పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేయడం వల్ల ఈ పరిస్థితికి కారణమైందనే చెప్పాలి.

అల్లరి జరుగుతోంది... తొక్కిసలాటలో ఒక మహిళ మృత్యువాత పడిందన్న వార్త విన్న వెంటనే... హీరో అర్జున్ తక్షణమే స్పందించి ఉంటే పరిస్థితి చేయిదాటిపోయి ఉండేది కాదు. పోలీసులు కేసు నమోదు చేసిన తరువాత.. రిమాండ్.. బెయిల్ లభించిన తరువాత బాధిత కుటుంబాన్ని పరామర్శించడం ఏమిటో..? అర్థం కాని ప్రశ్న. కేసు చేసినంత మాత్రాన పోలీసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించవద్దని ఏ కోర్టులూ.. ఏ పోలీసు అధికారీ ఎవ్వరికీ చెప్పరు.. మరి మీకు అటువంటి సలహా..సూచన చేసింది ఎవరో అర్థంకావడం లేదు. పైగా రిమాండ్కు వెళ్లి తిరిగి వచ్చిన తరువాత పరామర్శించడం తప్పనిసరిగా కేసును నీరుగార్చడానికే అని మాత్రం చెప్పక తప్పదు. ప్రస్తుత పరిస్థితిలో... హీరో అల్లు అర్జున్ చుట్టూ సమస్యలు చుట్టుముడుతున్నాయన్న ఉద్దేశంతోనే.. ప్రముఖ నిర్మాత.. ప్రస్తుత తెలంగాణ ఫిల్మ్కార్పొరేషన్ చైర్మన్ దిల్రాజు రంగం ప్రవేశం చేశారనే చెప్పాలి. సంఘటన జరిగి మూడు వారాలు అయ్యింది. పైగా దిల్రాజు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత... ముఖ్యమంత్రి రేవం త్రెడ్డి అసెంబ్లీలో ఈ సంఘటనపై సుధీర్ఘంగా మాట్లాడిన తరువాత దిల్రాజు రాజీ ఫార్ములాను తెరమీదికి తెచ్చారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

సంఘటన జరిగిన వెంటనే.. సినీపరిశ్రమ స్పందించి ఉంటే.. ఇప్పుడు ఇన్ని విమర్శలు వచ్చేవి కావు. పైగా సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అసెంబ్లీ వేదికగా... ఇకపై రాష్ట్రంలో బెనిఫిట్ షోలకు ఎలాంటి అనుమతులు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. దీంతో యావత్ సినీ రంగం అంతా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. చిన్న బ్యానర్ పై రూపొందించే చలన చిత్రాలకు ఈ బెనిఫిట్ షోలు కాస్తంత ఊపిరి తీసుకోవడానికి వీలుపడే అవకాశం ఉండేది. ఇప్పుడా పరిస్థితి చేయి దాటిపోయింది. శాసనసభలోనే చేసిన ప్రకటన కు సీఎం ఎప్పుడు కట్టుబడే ఉండాలి కాబట్టి.. ఇక తెలంగాణాలో బెనిఫిట్ షో అనే పదం వినిపించకపోవచ్చు... పుష్ప-2 సినిమా ప్రీ రిలీజ్.. బెనిఫిట్ షో.. రిలీజ్.. అన్నీకలబోసి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయని చెప్పక తప్పదు. అంతా.. చనిపోయిన రేవతి కుటుంబానికి సహాయం చేస్తున్నామనే ఒక్క మాటపైనే నిలబడుతున్నారు తప్ప... రేపు ఆ చిన్నారి శ్రీతేజ ఆరోగ్యంతో ఆడుకునే సమయంలో అమ్మా... అని పిలిస్తే.. పలికేదెవరు..? ఆదరించేవారెవ్వరు..? ఆ పిల్లాడికి తల్లిని ఎవరు తెచ్చిస్తారు..? పోలీసుల ఆదేశాలను ధిక్కరించిన సంధ్యా థియేటర్ యాజమాన్యమా..? తప్పైంది... క్షమించండి అనే ఒక్క మాటతో తల్లి తిరిగొస్తుందా..? లేదంటే.. కోట్లకు కోట్లు డబ్బిస్తే అమ్మ వచ్చేస్తుందా..? రేవతి భర్త.. అల్లు అర్జున్పై అభిమానంతోనో.. మరే ఇతర కారణాలతోనో కేసు ఉపసంహరించుకోవచ్చు... కానీ జీవితాంతం తన తనయుడు శ్రీతేజకు తల్లి మరణం గురించి సమాధానం చెప్పాల్సిందేగా..? అనవసరంగా పోలీసులపై అవాకులు చవాకులు పేలుతున్నారు కొందరు. అసలు బెనిఫిట్ షోకు రావద్దు మొర్రో అంటే.. వినకుండా వచ్చి... ఇంతటి పరిస్థితికి కారణమైతే... ఆధారాలతో కోర్టుకు వెళ్లిన విచారణాధికారులపై ఎందుకు అంత మంటో అర్థం కావడం లేదు. ఇది నేనంటున్నది కాదు.. సాక్ష్యాత్తు రిటైర్డ్ పోలీసు ఉన్నతాధికారులే చెబుతున్న మాట.. నిజమే కదా..!

ఇదే కేసులో.. ఈ మధ్య కొత్త కోణం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఒక సమాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకున్నారని.. అందుకే అల్లు అర్జున్పై ఇలా రివేంజ్ తీసుకున్నారనే వాదనను తెరమీదికి తెచ్చారు కొంతమంది కుహనా రాజకీయనాయకులు. ఇక్కడ నష్టం జరిగిన వాళ్లగురించ చర్చించే కంటే... ప్రస్తుత పరిస్థితికి కారణమైన వారిని కాపాడేందుకు చాలామంది కంకణబద్ధులై ఉన్నట్లుగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో నిరాధారమైన అంశాలను ప్రస్తావించేందుకు ఏమాత్రం వీలు లేదు. ఎందుకంటే.. శాసనసభలో మాట్లాడిన ప్రతీ ఒక్క అంశం.. మాటా.. అధికారికంగా రికార్డుల్లో ఉంటుంది. కానీ సీఎం హౌస్లో మాట్లాడిని కొద్దిసేపటికే.. అల్లు అర్జున్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి దానికి కౌంటర్ ఇవ్వడం.. దేనికి సంకేతం..? బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కోర్టు కేసు అడ్డం వచ్చింది కానీ... ప్రెస్మీట్ పెట్టడానికి అభ్యంతరం లేదా..? అనే అంశంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. పోలీసులు ఒక ప్రముఖ హీరోపై కేసు నమోదు చేయాలంటే.. వారి దగ్గర తగినన్ని సాక్ష్యాధారాలు ఉంటేనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు.. కోట్లఖర్చుతో పెద్దపెద్ద సినిమాలు తీసే వారికి.. ఈ చిన్న విషయం అర్థం కాదా..? లేదంటే తెలియదా..?

తాజాగా అల్లు అరవింద్, దిల్రాజులు కిమ్స్ ఆసుత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శించి.. భారీ ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమే అయినా... ఎప్పుడో చేయాల్సింది.. చాలా ఆలస్యంగా చేశానే చెప్పాలి.. ఘటన జరిగిన 48 గంటల్లో ఈపని చేసుంటే... పుష్పా-2 చిత్రం విజయోత్సవాలను జరుపుకునే వారు.. కానీ చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నారన్న చందాన ఇప్పుడా పరిస్థితి ఏర్పడింది... పుష్పా-2 ఎంత కలెక్షన్ తెచ్చిందనే విషయం మర్చిపోయి.. ఈ చిత్రం ద్వారా హీరో అల్లు అర్జున్కు, నిర్మాత మైత్రీ సంస్థతో పాటు.. దర్శకుడు సుకుమార్కు కెరియర్లో ఒక మచ్చ తెచ్చినట్లయ్యింది. ఇప్పుడు అల్లు అర్జున్ కోట్లు గుమ్మరించినా.. పోయిన పేరు తిరిగి రావడం కష్టమే అనిపిస్తోంది. గతంలో ఎన్ని ఛారిటీ సంస్థలకు ఎన్నెన్ని కోట్ల నిధులు ఇచ్చినా... రాని పేరు.. ఒక్క చిన్న పొరపాటుతో అంతా తుఫాను భీభత్సానికి కొట్టుకుపోయినట్టు తన కెరీర్లో ఒక స్పాట్.. అయితే పడింది. ఇది భవిష్యత్ లో ఎటువంటి అడుగులు వేయాలో నేర్పించిందని గ్రహించడంతోపాటు... ఒక సినిమా తీయడం వల్ల వేలాది మంది సినీ పరిశ్రమలోని కార్మికులకు ఎంత ఉపాధిని అంతే కల్పిస్తారో... ప్రజల మనోభావాలు.. ప్రేక్షకుల భద్రత కూడా అంతే అని సినీ రంగం ప్రముఖులకు గ్రహించాలి. ఘటన దురదృష్టకరం.. రేవతి ఆత్మకు శాంతి కలగాలి.. చిన్నారి.. శ్రీతేజ త్వరగా కోలుకోవాలి.. తల్లిని త్వరగా మర్చిపోవాలి... అతడి ఆలనాపాలనా చూడటంతో తండ్రి భాస్కర్ ఎక్కడా లోపం లేకుండా చూడాలి... సినిమా అంటే ఆ ఇంటిల్లపాదికీ వినోదం కావాల కానీ.. శాశ్వతంగా విషాదాన్ని నింపకూడదు... రిలీజ్ అయిన రోజే సినిమా చూడనక్కర్లేదు.. కాస్త ఆగి మరీ చూడొచ్చు.. ప్రియమైన హీరో.. హీరోయిన్లు ఎక్కడికీ పారిపోయు... వెండితెరపై సినీ వెలుగులు పండించినంతకాలం.. వారు ఉంటారు. సినీ ప్రేక్షకులు... అభిమానులు కూడా ఆలోచనలతో ముందుకు వెళితేనే మంచింది. రేవతి కుటుంబానికి సినిమారంగం అండగా ఉంటుందని, భాస్కర్కు ఉద్యోగ అవకాశం, ఇద్దరు చిన్నారుల విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చులు భరిస్తామన్న అల్లు అరవింద్, దిల్రాజ్లు ఇచ్చిన భరోసా... నిలుపుకోవాలని కోరుకుందాం.

# కుహనా మేధావులు అమరావతి పై విషం కక్కడం ఆపరా?

- పాలన కేంద్రీకృతం, అభివృద్ధి వికేంద్రీకరణ కనిపిచని కబోధులు వీళ్లు
- నీలి మీడియా, కూలి మీడియా ఇంకా ఎంత కాలం రోత రాతలు
- మేధావుల ముసుగులో రాజకీయ వ్యభిచారం చేస్తున్న వారి గగ్గోలు
- నీచమైన, అసత్యాలతో కూడిన ప్రచారాలు ఇంకా ఎన్నాళ్లు?
- పక్క రాష్ట్రంలో కూర్చొని విపక్ష పార్టీలకు వంత పాడుతున్న వైనాలు

**నీరుకొండ ప్రసాద్**
**9849625610**

అమరావతిలోనే రాజధాని ఉండాలనే ఆ ప్రాంత వాసుల ఆకాంక్షల మేరకే చంద్ర బాబు అక్కడ ఏర్పాటుచేశారు. అయితే కేవలం అమరావతిపై మాత్రమే దృష్టి కేంద్రీకరించడమంటే తెలంగాణ విషయంలో చేసిన తప్పే మళ్లీ చేయడంఅభివృద్ధి అంతా ఒకేచోట. పోగు వేయడం సరైంది కాదు.అభివృద్ధి కేంద్రీకరణ విషయంలో గతంలో ఉన్న న్యాయ భావన ఇప్పుడులేదని, నూతన ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక ఆ భావనకు తావులేకుండాపోయింది. వెనుకబడ్డ రాయల సీమ సమగ్రాభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, రాయలసీను కరువు పీడిత ప్రాంతం ఉత్తరాంధ్రలో నీళ్లు ఉన్నా వెనుకబడి ఉంది. ప్రాంతాల మధ్య సమాన అభివృద్ధి లేకుండా, సామాజిక న్యాయం జరగకుండా భాష ఒక్కటే రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచలేదన్న విషయం తెలంగాణ అనుభవం రుజువు చేసిందని, అమరావతిలోనే అభివృద్ధి మొత్తం కేంద్రీకరించడం ద్వారా తెలంగాణ విషయంలో చేసి న తప్పే మళ్లీ చేస్తున్నారని, కృష్ణా,గోదావరి జలాల పంపిణీలో వెనుకబడిన రాయలసీమకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, వైఎస్ రాజశేఖరరెడ్డి ఆదిశగా కొంతమేరకు కృషి చేశారని అమరావతి పై విషం కక్కారు కుహనా మేధావి ప్రొపెసర్ హరగోపాల్.

కుహనా మేధావులు సంఘటితంగా ఏర్పడి అమరావతిపై ఇంకా ఎంత కాలం నీచమైన, అసత్యాలతో కూడిన ప్రచారం చేస్తారో, ఎన్నాళ్ళు విషం కక్కుతారో, నీలి మీడియా, కూలి మీడియా ఇంకా ఎంత కాలం రోత రాతలు రాస్తుందో,విష ప్రచారం చేస్తుందో అర్థం కావడం లేదు.దిక్కుమాలిన సాక్షి మీడియా అమరావతి మీద విషం కక్కడమే దాని పని. పనికి మాలిన మేధావులు కూడా అమరావతి మీద అవగాహన లేక మాట్లాడుతున్నారా?అల్పబుద్ధితో మాట్లాడుతున్నారా? ఉద్దేశ పూర్వకంగా విషం చిమ్ము తున్నారో అర్థం కావడం లేదు. సదస్సుల పేరుతో ఆంధ్రప్రదేశ్ వచ్చిన పనికిమాలిన మేధావులు అమరావతి పై విషం కక్కడం మళ్ళీ మొదలు పెట్టారు. సదస్సుల కోసం వచ్చిన వారు సదస్సు చూసుకొని వెళ్లిపోవాలి. అంతే తప్ప అమరావతి పై విషం కక్కడం ఏమిటి? రోత మీడియా ఏదో అడిగిందని అమరావతి పై అసంబద్ధ మైన వాగుడు వాగుతారా? ఒక పక్కన11 ఏళ్లుగా రాజధాని లేకుండా పడి వున్న ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మించుకొంటుంటే చూడలేని కబోదులు, కొంత మంది కుహనా మేధావులు అమరావతి రాజధానిపై పై విషం కక్కడం మాత్రం మానడం లేదు. మేధావుల ముసుగులో రాజకీయ వ్యభిచారం చేస్తున్నా రు. ఇలాంటి వారిని సదస్సుల పేరుతొ పక్కరాష్ట్రం నుంచి కిరాయి ఇచ్చి దిగుమతి చేసుకొని అమరావతి పై విషం కక్కిస్తున్నారు మాజీ సియం జగన్ రెడ్డి. తన రాజకీయ ప్రయోజనం కోసం కిరాయి మేధావులను పోషిస్తున్నది వైసిపి, ఆయా అంశాలపై అవగాహన ఉన్నా, లేకపోయినా నిస్సిగ్గుగా తమ వాదనలను వండివారుస్తున్నారు ఈ బాడుగ మేధావులు ఇలాంటి కుహనా మేధావుల వల్ల సమాజానికి చేటు తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదు. సమస్య తీవ్రతను బట్టి లోతుగా విశ్లేషించడం మానేశారు కిరాయి,కుహనా మేధావులు. మిడిమిడి జ్ఞానంతో రాజకీయ రంగలోకి చొరబడి వారి కి నచ్చిన వారికి ప్రయోజనం కల్పించడానికి భజనలు చేస్తు అమరావతి పై విషం కక్కుతున్నారు.అనుభవశీలురైన వారు కూడా కేవలం స్వార్థబుద్ధితో ఒక రాజకీయ పార్టీకి మేలు చెయ్యడానికి అబ ద్ధాలను నిజాలుగా, చెడును మంచిగా నమ్మించే ప్రయత్నం చేయడం బాధ్యతారాహిత్యం. మేధావులుగా చలామణి అవుతున్న ఇటువంటి కుహనా మేధావుల్లో నైతిక విలువలు, ఆలోచనలు అడుగంటి పోయ్యాయి. ఇటువంటి కుచిత మేధావుల సంఖ్య పెరిగిపోయింది. వీరు ప్రవచించే నీతులు, సుద్దులతో నిజాలు మరుగున పడుతున్నాయి.వాస్తవాలను నిర్భయంగా ప్రజలకు చెప్పలేని మేధావులు ఎవరికోసం? ఉగ్రవాదులు వల్ల వచ్చే ప్రమాదం కన్నా, అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తు మరొక రాజకీయ పార్టీకి మేలు చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్న ఈ కుహనా మేధావుల వల్లనే అతి పెద్ద ప్రమాదం పొంచి వున్నదని చెప్పక తప్పదు. ఇటువంటి మేధావులు పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి.

అమరావతి పేరుతో మళ్లీ అదే తప్పు అని, రాయలసీను కరువు పీడిత ప్రాంతం, ఉత్తరాంధ్రలో నీళ్లు ఉన్నా వెనుకబడి ఉన్నాయని,రాయలసీమకు నది జలాలను మళ్లించే విషయం లో వైఎస్ రాజశేఖరరెడ్డి కొంతమేర కృషి చేయగలి గారనే దానిని కాదనలేం అని, రాయలసీమ,ఉత్తరాంధ్రా పై మొసలి కన్నీరు కార్చిన పనికి మాలిన మేధావి ప్రొపెసర్ హరగోపాల్ రాయలసీమ అభివృద్ధికి కృషి చేశారని మీరు కీర్తించిన పెద్ద మనిషి వైఎస్ చేసింది ఏమిటో చెప్పగలరా? ప్రాంతాల మధ్య విషం పోసి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్ట డానికి రాయలసీమ-ఉత్తరాంధ్రా ప్రజలను సిద్ధం చేస్తున్నారు ఈ కుహనా మేధావులు. రాయలసీమను అభివృద్ధి బాట పట్టించేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన,వ్యవసాయ అభివృద్ధి పరిశ్రమలు స్థాపన, మౌలిక సదుపాయాలు,ఉపాధి,ఉద్యోగాలు కల్పనకు అవసరమైన కార్యాచరణ రూపొందించిందే తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ కుహనా మేధావి తెలుసుకోవాలి. తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా వంటి ప్రాజె క్టులకు రూప కల్పన చేసింది ఎన్ టి ఆర్.రాజకీయాన్ని వ్యాపారమయం చేసి,దగాకోరు విధానాలతో ఫ్యాక్షనిజం, రౌడీ యిజాలతో ధనార్జనే ధ్యేయంగా రాయల సీమను గాలికి వదిలేసిన చరిత్ర తండ్రి వైఎస్ రాజశేకరరెడ్డి, తనయుడు జగన్ రెడ్డి ది అని ఈ కిరాయి మేదావి తెలుసుకోవాలి. వెనుకబడ్డ రాయలసీమలో వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి రాయల సీమ అభివృద్ధి కే పెద్ద పీట వేసింది.ఆర్థిక ఇబ్బందులతో సతమవుతూ కూడా రాయల సీమలో పారిశ్రామికాభివృద్ధికి చంద్రబాబునాయుడు విశేష కృషి చేసీన విషయం తెలుసుకోవాలి ఈ మేధావి. విభజన అనంతరం గత ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయి, నాడు వలసలకు నిలయం అయిన అనంతపురం జిల్లా నేడు కొలువులకు నిలయంగా మారింది. నిత్యం కరువు జిల్లాగా పేరొందిన జిల్లా కార్ల ఖిల్లాగా మారింది.నాడు కరువు జిల్లా అనంతపురంలో కియా వంటి కార్ల పరిశ్రమ 11 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించడం చంద్రబాబు పట్టుదల,నిరంతర శ్రమే కారణం.చంద్రబాబు ఏర్పాటు చేసిన కియా కార్ల కంపెనీతో ఏపీ బ్రా%శీ%డ్ మార్మోగింది. మరి అయిదేళ్లు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు అయిందా?రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అయిదేళ్లలో రూ 11 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు తప్ప రాయల సీమ వాసిగా రాయలసీమను ఉద్ధరించింది ఏమిటోఈ మేధావి హరగోపాల్ చెప్పాలి?. వ్యవసాయ భూములకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి సదుపాయం కల్పించి రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చి కరువు ప్రాంతమైన రాయలసీమను ఉధ్యా న కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం.

నదుల అనుసందానంతో రాయల సీమకు సాగునీరు అందించి రత్నాల సీమగా మార్చడానికి గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కరువు కాటకాలతో మగ్గిపోయే రాయలసీమను కరువు రహిత సీమగా మార్చేందుకు గోదావరి, కృష్ణా జలాల అనుసంధానం ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాయలసీమ ప్రాంతానికి మళ్లించి ఆ ప్రాంతంలో కరువును రూపుమాపాలని ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని అధికారులను,కాంట్రాక్టర్లను పరుగులు పెట్టించారు చంద్రబాబు. పోలవరం పూర్తయ్యేవరకు ఆగకుండా సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని రాయలసీమకు మళ్లించి నీటివెతల నుంచి దూరం చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టును అతి వేగంగా పూర్తిచేసి వృధాగా పోతున్న



గోదావరి జలాలను కృష్ణాకు తరలించి,డెల్టాకి వచ్చే నీటిని శ్రీశైలంలో నిలిపి పోతిరెడ్డి పాడుద్వారా రాయలసీమకు 451 టీఎంసీలు నీటిని తరలించి రాయల సీమలో కరువు ప్రాంతాలను ఆదుకొన్నది గత ప్రభుత్వం.విభజన కారణంగా మిగులు జలాల ఆధారంగా నిర్మాణం చేపట్టిన తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులకు నీరు లభించని దుస్థితి నెలకొన్నది. అందుకే పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి కృష్ణా డెల్టాకు 80 టీఎంసీల నీటిని మళ్లించి డెల్టాకు వచ్చే నీటిని రాయలసీమకు సత్వరం మళ్లించి మిగులు జలాల ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టులకు నీటిని కేటాయించి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,తెలుగు గంగ,గాలేరు-నగరి,హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని పనులు పరుగులు పెట్టించారు చంద్రబాబు. హంద్రీ-నీవా పూర్తిచేసి చిత్తూరు జిల్లా కుప్పం వరకు తాగు, సాగు నీటిని అందించాలని, అలాగే గాలేరు-నగరి పూర్తిచేసి గండికోట నీటిని పులివెందుల వరకు నీటీని తరలించారు. గోదావరి జలాలు సద్వినియోగం చేసి రాయల సీమను ఆదుకొనేందుకు గోదావరి,పెన్నాను అనుసందానం ద్వారా 320 టీంసీలు గోదావరి జలాలు మళ్లించి రాయల సీమకు సాగు నీరు అందించేందుకు వైకుంటపురం ప్రాజెక్టుకు తెలుగుదేశం ప్రభుత్వం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే సమయంలో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపి వేసింది. మిగులు జలాలు,నికర జలాలు అడగబోమని బ్రిజేష్ కుమార్ ట్రిభ్యునల్ కి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 2006 మార్చి2 న రాసిన లేఖ రాసి ఆంధ్రప్రదేశ్ నోట్లో మట్టి కొట్టిన వైఎస్ రాజశేఖర రెడ్డి రాయల సీమకు మేలు చేసిన వాడిలా కనిపిస్తున్నాడా ఈ కుహనా మేధావికి.జగన్ పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పదకేసాయి.హంద్రీ-నీవా-సుజల స్రవంతి,గాలేరు-నగరి-,వెలిగొండ, స్వ ర్ణముఖి,గుండ్రేవుల,గండికోట రిజ ర్వాయర్ ,వేదవతి ఎత్తిపోతల పథకం,ఆర్డీఎస్ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు గాలిలో దీపాలు అయ్యాయి .స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకోసం సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారు. రాయలసీమలో వ్యవసాయం గాలిలోదీప మై పనులులేక ప్రజలు వలస పోయ్యారు . ప్రతిపక్షంలో వున్నప్పుడు జలకథలు వినిపించి రాయల సీమ రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత వున్నసాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసి రాయల సీమ ద్రోహిగా మిగిలి పొయ్యారు. ఇప్పటి కైనా సదస్సుల పేరుతో ఆంధ్రప్రదేశ్ వచ్చి పనికిమాలిన మేధావులు అమరావతి విషం కక్కడం మానండి.ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు వారి బ్రతుకు ఏదో వారు బ్రతుకు తున్నారు సదస్సుల కోసం వచ్చిన వారు,ఇతర పనులు కోసం వచ్చిన వారు మీ పనులు చూసుకొని, ఆంధ్రులు ఇచ్చిన ఆతిధ్య%శీ% స్వీకరించి వెళ్ళండి .అంతే తప్ప అమరావతి రాజధానిపై మాత్రం విషం కక్కడం,పుల్లలు పెట్టి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే పనికి మాలిన మాటలు మానండి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఫ్లాట్ గా ముగిసిన సూచీలు

**సెన్సెక్స్ 0.39 పాయింట్ల నష్టం, నిఫ్టీ 22 పాయింట్ల లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్గా ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఆటో, ఫైనాన్స్ రంగ షేర్ల కొనుగోళ్ల మద్దతుతో కాసేపు రాణించాయి. తర్వాత ప్రధాన షేర్లలో మదుపర్లు విక్రయాలకు దిగగా నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకుల్లో కదలాడిన సూచీలు చివరకు ఫ్లాట్గా ముగిశాయి.

రాంగ్ నంబర్కు యూపీఐ పేమెంట్ చేశారా? 48 గంటల్లో తిరిగి పొందొచ్చు ఇలా..

సెన్సెక్స్ ఉదయం 78,557.28 పాయింట్ల (క్రితం ముగింపు 78,472.87) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,173.38 - 78,898.37 మధ్య కదలాడింది. చివరకు 0.39 పాయింట్ల నష్టంతో 78,472.48 వద్ద స్థిరపడింది. ఇక ఇంట్రాడేలో 23,854.50 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 22 పాయింట్ల లాభంతో 23,750 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎంఅండ్ఎం, మారుతీ సుజుకీ, సన్ఫార్మా, భారతీ ఎయిర్టెల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. టైటన్, ఏషియన్ పెయింట్స్, జొమాటో, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, రిలయన్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,642 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 12 పైసలు క్షీణించి 85.27 వద్ద ముగిసింది.



## హిందూపురంలో రామరాజ్ షోరూమ్ ప్రారంభం



“గౌరవనీయుల కోసం” అనే ముద్రతో విక్రయిస్తున్న రామ్రాజ్ కాటన్ దుస్తుల కంపెనీ రామ్రాజ్ మృదువైన పత్తి. ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉండే రామ్రాజ్ కాటన్ ఉత్పత్తులు ఉన్నాయి తెల్ల బట్టల విక్రయాల్లో దక్షిణ రాష్ట్రం. సంప్రదాయం, సంస్కృతిని కాపాడాలనే తపనతో ఈ సంస్థ ప్రారంభమైంది తాజాగా రామ్రాజ్ కాటన్ కంపెనీ తన తదుపరి కొత్త షోరూమ్ని ఆంధ్రప్రదేశ్లోని హిందూపూర్లో ప్రారంభించింది. హిందూపూర్ మున్సిపాలిటీ, మున్సిపల్ కమిషనర్, సంగం శ్రీనివాసులు షోరూమ్ను ప్రారంభించగా ఎ.ఆర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం. అమరనాథ్ రెడ్డి %ు% డాక్టర్ వై. సంధ్యా రా జీ దీప్రజ్వలన గావించారు. విసి జ్యూయలరీస్ అధినేతలు ఎం.కె. అర్జున్,శ్రీమతి. ఎం.ఎ సింధు లు తొలి కొనుగోలు చేశారు. కాగా రామరాజ్ కాటన్ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ కె.ఆర్. నాగరాజన్ ఈ కార్యక్రమానికి స్వాగతం పలికారు.

## జబల్పూర్లో ఐటిసి ఓపెన్ వెల్కమ్ హోటల్ ఆరంభం

న్యూఢిల్లీ : బుందేల ఖండ్కి పూర్వపు ప్రాంతానికి నివాళిగా వెల్కమ్హోటల్ జబల్పూర్ ప్రారంభించడంతో ఐటిసి హోటల్స్ మధ్య భారతదేశంలో తన ఉనికిని పెంచుకుంది. భారతదేశం అంతటా వెల్కమ్హోటల్ బ్రాండ్ను విస్తరించడం అనేది టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో వ్యూహాత్మక వృద్ధిపై బ్రాండ్ దృష్టిని ప్రత్యేకంగా మరియు సుసంపన్నమైన అనుభవాలను అందజేస్తుంది.ప్రారంభోత్సవంపై ఐటిసి హోటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ చద్దా మాట్లాడుతూ, “ వెల్కంహోటల్ బ్రాండ్ వలం వ్యాపార మరియు విశ్రాంతి ప్రదే శాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. వెల్కమ్హోటల్ జబల్పూర్ ప్రారంభం ఐటిసి హోటల్స్ యొక్క నిరంతర ఆస్తి హక్కు వృద్ధి మరియు విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రాపర్టీ బ్రాండ్ వెల్కమ్హోటల్ స్ఫూర్తితో సమలేఖనం చేయబడింది- ప్రతి ఒక్కటి దాని ప్రాంతం యొక్క సారాంశాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడింది, అతిథులు ప్రామాణికమైన మరియు సుసంపన్నమైన బసను ఆస్వాదించేలా నిర్ధారిస్తుందన్నారు.



రాజేష్ జైన్, డైరెక్టర్ ఏఆర్వి హోటల్స్ మాట్లాడుతూ, “ఏఆర్వి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ జబల్పూర్లోని ఐటిసి హోటల్స్ ద్వారా వెల్కమ్హోటల్ను గ్రాండ్గా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడానికి సంతోషిస్తున్నాము. ఇది నగర స్కైలైన్కు అద్భుతమైన అదనంగా ఉంటుంది. అత్యాధునిక గదులు, సామాజిక మరియు ఎంఐసిఈ విభాగాలకు అందించే విందు సౌకర్యాలు, మా ఆల్-డే డైనింగ్ రెస్టారెంట్ వెల్కమ్కేఫ్ రీవాలో గౌర్మెట్ డైనింగ్ అనుభవాలు, ఆధునిక ఫిట్నెస్ సెంటర్, రూఫ్టాప్ పూల్ వంటి ప్రతి వివరాలు ఆలోచనాత్మకంగా రూపొందించబడ్డాయి. వెల్కమ్హోటల్ జబల్పూర్ ఆదర్శంగా బర్గి హిల్స్లో ఉంది, ఇది ఒక ఖచ్చితమైన విశ్రాంతి గమ్యస్థానంగా మారుతుంది అన్నారు.

## గేమ్స్ 24x7కి ఢిల్లీ హైకోర్టు జాన్ లడో ఆర్డర్

games 24x7

కఠోరమైన ట్రేడ్మార్క్ మరియు కాపీరైట్ ఉల్లంఘన కేసులో ఢిల్లీ హైకోర్టు రమ్మీసర్కిల్ యొక్క మాతృ సంస్థ గేమ్స్ 24x7కి అనుకూలంగా జాన్ డో ఉత్తర్వులను జారీ చేసింది. ఈ తీర్పు కంపెనీ బ్రాండ్ గుర్తింపు దుర్వినియోగం, రమ్మీసర్కిల్ మేధో సంపత్తి హక్కులు మరియు సెలబ్రిటీ ఎండార్సర్లు మరియు వ్యవస్థాపకుల ఇమేజ్ హక్కులను ప్రస్తావిస్తుంది.వినియోగదారులను తప్పుదారి పట్టించేందుకు రమ్మీసర్కిల్ వెబ్సైట్ రూపకల్పన మరియు కంటెంట్ని సహ ఖచ్చితమైన ప్రతిరూపాలను సృష్టించడం ద్వారా రమ్మీసర్కిల్ కీర్తి మరియు బ్రాండ్ను దోపిడీ చేయడానికి ప్రయత్నించిన కొన్ని వెబ్సైట్లు మరియు డొమైన్ల ద్వారా నిర్వహించబడుతున్న చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు ప్రతిస్పందనగా కోర్టు నిర్ణయం వచ్చింది.ఈ రమ్మీసర్కిల్ డమ్మీ వెబ్సైట్లు నుండి అనధికారిక మరియు చట్టవిరుద్ధమైన జూదం మరియు బెట్టింగ్ ప్లాట్ఫారమ్లకు వినియోగదారులను దారి మళ్లించడానికి ఎర మరియు స్విచ్ వ్యూహాలను ఉపయోగించడానికి మరియు సంబంధం లేని లేదా చట్టవిరుద్ధమైన బెట్టింగ్ ప్లాట్ఫామ్లను ప్రోత్సహించడానికి రమ్మీసర్కిల్ ట్రేడ్మార్క్ ఉపయోగించడం. రమ్మీ సర్కిల్కి చెందిన ప్రముఖుల ఎండార్సర్ల కాపీరైట్, ట్రేడ్మార్క్ తప్పుడు సమాచారం మరియు చిత్ర హక్కుల ఉల్లంఘనలు మరియు కొన్ని వెబ్సైట్లకు వ్యతిరేకంగా కంపెనీ వ్యవస్థాపకుల పేర్లను చట్టవిరుద్ధంగా ఉపయోగించడాన్ని నిరోధించడం కోసం గేమ్స్ 24x 7కి ఢిల్లీ హైకోర్టులో దావా వేసింది.

## అతిపెద్ద తయారీ సౌకర్యాన్ని ప్రారంభించిన నిబావ్ హోమ్ లిఫ్ట్స్

చెన్నై : ఆసియాలోనే అతిపెద్ద హోమ్ ఎలివేటర్ బ్రాండ్ అయిన నిబావ్ హోమ్ లిఫ్ట్స్ చెన్నైలో ఐదవ మరియు అతిపెద్ద తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ వ్యూహాత్మక జోడింపుతో, కంపెనీ తన మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,500 యూనిట్ల నుండి 15,000 యూనిట్లకు తన అన్ని తయారీ సౌకర్యాల నుండి పెంచుకుంటుంది. - ఇరుంగాటుకోట్టైలో ఉన్న ఈ అత్యాధునిక యూనిట్ 1,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. మరియు కంపెనీ యొక్క తాజా హోమ్ ఎలివేటర్ శ్రేణి- నిబావ్ సిరీస్ 4ని అంకితభావంతో తయారు చేస్తుంది . ఈ చర్యతో, కంపెనీ ఈ ప్రాంతంలోని కార్యకలాపాలతో 450 ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తుంది.

ఈ సందర్భంగా నిబావ్ హోమ్ లిఫ్ట్స్ సీఈఓ మరియు వ్యవస్థాపకుడు విమల్ బాబు మాట్లాడుతూ, “చెన్నైలో మా కొత్త ఫ్లాగ్షిప్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం గురించి మేము గర్విస్తున్నాము, ఇది నిబావ్ ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. ఈ కొత్త సదుపాయం హోమ్ ఎలివేటర్ పరిశ్రమలో అతిపెద్దది మాత్రమే కాదు, ఇది వ్యాప్తి , సామర్థ్యం మరియు ఆవిష్కరణల పరంగా నూతన ప్రమాణాలను ఏర్పాటు చేస్తుంది. ఈ విస్తరణతో, 12 దేశాలు మరియు అంతకు మించి మా ఉత్పత్తులకు పెరుగుతున్న




డిమాండ్ను తీర్చడానికి మేము సిద్ధంగా ఉన్నాము, అదే సమయంలో మేము నాణ్యత , సేవ యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్వహిస్తున్నామని భరోసా ఇస్తున్నాము. చెన్నైలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడం, స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదపడడం మరియు అధునాతన తయారీలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం కోసం మేము సంతోషిస్తున్నాము..” అని అన్నారు.

### జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా

## జీరో డౌన్ పేమెంట్




జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా దాని ప్రసిద్ధ ఎస్యువి మోడల్స్ - ఎంజి ఆస్టర్ మరియు ఎంజి హెక్టర్లపై జీరో డౌన్ పేమెంట్ స్కీమ్‌లిని ప్రకటించింది. ఈ ఆకర్షణీయమైన పథకం కింద, కస్టమర్లు 100% వరకు ఆన్-రోడ్ ప్రైస్ ఫండింగ్ను పొందవచ్చు, ఏదైనా ముందస్తు చెల్లింపు అవసరాన్ని తొలగిస్తుంది. ఈ పరిమిత-కాల ఆఫర్, డిసెంబర్ 31, 2024 వరకు చెల్లుబాటు అవుతుంది, బ్రాండ్ యొక్క అధీకృత ఫైనాన్స్ భాగస్వాముల ద్వారా ఫైనాన్సింగ్ ప్రయోజనాల యొక్క సమగ్ర సూట్తో వస్తుంది.

తన కస్టమర్లకు గరిష్ట సౌలభ్యాన్ని అందించడానికి, జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా 7 సంవత్సరాల వరకు పొడిగించిన లోన్ కాలపరిమితిని అందిస్తోంది. అదనంగా, కస్టమర్లు రెండు మోడల్లలోని అన్ని వేరియంట్లలో రూ 50,000 వరకు యాక్సెసరీస్ ఫండింగ్ నుండి ప్రయోజనం పొందవచ్చు. ఈ పథకంలో పొడిగించిన వారంటీ మరియు వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ కోసం ఫైనాన్సింగ్ ఎంపికలు కూడా ఉన్నాయి, ఇది కొనుగోలుదారులకు పూర్తి మనశ్శాంతిని అందిస్తుంది. ఇంకా, ఈ పథకం పూర్తి ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపును కలిగి ఉంటుంది, కొనుగోలు ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా మరియు ఖర్చుతో కూడుకున్నదిగా చేస్తుంది.

### ఇండిక్యూబ్ స్పేసెస్ లిమిటెడ్

## రూ. 850 కోట్ల ఐపీవో



ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా నిధులు సమీకరించుకునేందుకు మేనేజ్డ్ వర్క్‌స్పేస్ సొల్యూషన్స్ కంపెనీ అయిన ఇండిక్యూబ్ స్పేసెస్ లిమిటెడ్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం రూ. 750 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్లయిన రిషి దాస్, మేఘనా అగర్వాల్ రూ. 100 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయించనున్నారు. తాజాగా సమీకరించిన నిధులను కొత్త సెంటర్ల ఏర్పాటుకు (రూ. 462.6 కోట్లు) కావాల్సిన మూలధన వ్యయ అవసరాల కోసం, నిర్దిష్ట రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లించేందుకు (రూ. 100 కోట్లు), ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించుకోవాలని సంస్థ భావిస్తోంది. 2015లో ఏర్పాటైన కంపెనీ, 13 నగరాల వ్యాప్తంగా 103 సెంటర్ల పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తోంది. 2024 జూన్ 30 నాటికి 1,72,451 సీటింగ్ సామర్థ్యంతో 7.76 మిలియన్ చ.అ. స్థలం నిర్వహణలో (ఏయూఎం) ఉంది. బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీకి, జీసీసీలు, భారతీయ కార్పొరేట్లు, యూనికార్న్‌లు, వివిధ రంగాలవ్యాప్తంగా మింత్రా, అప్‌గ్రాడ్, జిరోధా, నో బ్రోకర్, రెడ్‌బస్, జస్‌పే, పెర్ఫియోస్, మొగ్లిక్స్, నింజాకార్ట్, సీమెన్స్, నారాయణ హెల్త్ వంటి సంస్థలు ఇండిక్యూబ్ క్లయింట్లుగా ఉన్నాయి.ప్రముఖ వెంచర్ క్యాపిటల్ సంస్థ వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్, ప్రముఖ ఇన్వెస్టరు ఆశీష్ గుప్తా సంస్థకు దన్నుగా ఉన్నారు. చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సీఈవోగా రిషి దాస్, సీవోవో మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా మేఘనా అగర్వాల్ వ్యవహరిస్తున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ. 601.2 కోట్లుగ కాగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 867.6 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 263.4 కోట్ల ఎబిటా సాధించగా, 2025 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ. 153 కోట్లు సాధించింది.

## ఏఓఐలో అరుదైన ఎక్స్ట్రాసోసియస్ ఆస్టియోసార్కోమా చికిత్స

విజయవాడ : అసాధారణమైన వైద్య విజయంలో, మంగళగిరికి చెందిన 18 ఏళ్ల బాలిక అరుదైన ఎముక క్యాన్సర్కు సంబంధించిన అరుదైన ఆస్టియో సార్కోమాకు విజయవంతంగా చికిత్స పొందింది. రోగి, 18 ఏళ్ల బాలిక, ఎడమ గ్లూటల్ ప్రాంతంలో (పిరుదు) వాపు -డిశ్చార్జింగ్ సైనస్తో బాధపడుతోంది, ఇది ఎక్స్ట్రాసోసియస్ ఆస్టియోసార్కోమాగా నిర్ధారణ చేయబడింది, ఇది ప్రపంచవ్యాప్తంగా 4% కంటే తక్కువ ఆస్టియోసార్కోమా కేసులను ప్రభావితం చేస్తుంది. మంగళగిరిలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్లో ని మల్టీడిసిప్లినరీ ట్యూమర్ బోర్డ్ 18 ఏళ్ల బాలిక కోసం సమగ్ర చికిత్స ప్రణాళికను రూపొందించింది. వైద్య ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎన్. సుబ్బా రావు, శస్త్రచికిత్సకు ముందు కణితిని తగ్గించడానికి నియోఅడ్జువాంట్ కీమోథెరపీని ప్రారంభించారు సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎషాంత్ ఇనాపూరి, క్యాన్సర్ కణాలను వదిలివేయకుండా చూసేందుకు దాని చుట్టూ విస్తృత ప్రాంతాన్ని కత్తిరించి శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించారు. కణితిని తీసివేసిన తర్వాత, అతను శరీరంలోని మరొక భాగం (తొడ) నుండి



కణజాలాన్ని తీసుకొని, కణితిని తొలగించిన ప్రాంతాన్ని కవర్ చేయడానికి తిప్పడం ద్వారా శస్త్రచికిత్స గాయాన్ని మూసివేయడానికి ప్రత్యేక సాంకేతికతను ఉపయోగించాడు. ఇది గాయాన్ని నయం చేయడానికి మరియు ప్రాంతం యొక్క రూపాన్ని మరియు పనితీరును పునరుద్ధరించడానికి సహాయపడింది. శస్త్రచికిత్స అనంతరం, 18 ఏళ్ల బాలిక కోలుకోవడం సాఫీగా ఉంది మరియు 5వ శస్త్రచికిత్స అనంతర రోజున ఆమె డిశ్చార్జ్ చేయబడింది.

సిటిఎస్ఎస్ఐ-దక్షిణ ఆసియా సిఈఓ హరీష్ త్రివేది ఇలా అన్నారు: “ ఏఓఐలో, మా మల్టీడిసిప్లినరీ టీమ్ యొక్క తాజా సాంకేతికతలు మరియు నైపుణ్యాన్ని ఉపయోగించి ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. చంద్రిక విజయం సాధించింది. చికిత్స అనేది మా వైద్యులు అందించిన అసాధారణమైన సంరక్షణకు నిదర్శనం. కోలుకునే దిశగా ఆమె ప్రయాణంలో భాగమైనందుకు మేము గర్విస్తున్నామన్నారు.

శస్త్రచికిత్స బృందానికి నాయకత్వం వహించిన సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎషాంత్ ఇనాపురి మాట్లాడుతూ “ఈ అరుదైన మరియు సంక్లిష్టమైన కేసుకు బహుళ నిపుణుల మధ్య సమన్వయ ప్రయత్నం అవసరం. సర్జరీ సజావుగా జరిగింది, 18 ఏళ్ల అమ్మాయి బాగా కోలుకోవడం చూసి నేను సంతోషిస్తున్నాను. ఈ విజయం అరుదైన క్యాన్సర్ల చికిత్సలో ముందస్తు రోగ నిర్ధారణ మరియు సమగ్ర సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నారు

## ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్

INDO FARM EQUIPMENT LIMITED

ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) డిసెంబర్ 31న (మంగళవారం) ప్రారంభమై 2025 జనవరి 2న (గురువారం) ముగుస్తుందని ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. ఈ ఇష్యూ పరిమాణం 1,21,00,000 షేర్లుగా ఉంటుంది. 2024 డిసెంబర్ 30 (సోమవారం) యాంకర్ ఇన్వెస్టరు బిడ్డింగ్ తేదీగా ఉంటుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 10గా ఉంటుంది. ఒక్కో షేరు ధర శ్రేణి రూ. 204 నుంచి రూ. 215 వరకు నిర్ణయించబడింది. కనీసం 69 షేర్లకు, అటుపైన 69 షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు. ఐపీవో కింద తాజాగా 86,00,000 వరకు షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లు రణ్‌బీర్ సింగ్ ఖడ్వాలియా 35,00,000 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు.

ఈక్విటీ షేర్లు బీఎస్ఈ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ చేయబడతాయి. ఆర్యమాన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరుగా వ్యవహరిస్తోంది.

## మల్టీక్యాప్ మొమెంటం క్వాలిటీ ఇండెక్స్ ఫండు ప్రారంభించిన టాటా ఏఐఏ

భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ టాటా ఏఐఏమల్టీక్యాప్ మొమెంటం క్వాలిటీ ఇండెక్స్ ఫండ్ను ప్రవేశపెట్టింది. ఈ కొత్త ఫండ్ ఆఫర్ నిఫ్టీ 500 మల్టీక్యాప్ మొమెంటం క్వాలిటీ 50 ఇండెక్స్ను ప్రతిబింబించే స్టాక్ల పోర్ట్ఫోలియోలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన ప్రశంసలను ఉత్పత్తి చేయడానికి రూపొందించబడింది. కొత్త ఫండ్ ఆఫర్ విండో 24 డిసెంబర్ 2024 న తెరవబడుతుంది మరియు 31 డిసెంబర్ 2024న ముగుస్తుంది.

టాటా ఏఐఏఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్హ ర్షద్ పాటిల్ లాంచ్

TATA AIA LIFE INSURANCE

గురించి మాట్లాడుతూ “భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథంలో కొనసాగుతున్నందున, ఈక్విటీ మార్కెట్లు సంపద సృష్టికి బలవంతపు అవకాశాన్ని అందిస్తున్నాయి. అయితే, మార్కెట్ అస్థిరతను నావిగేట్ చేయడం ద్వారా మరియు ఎలివేటెడ్ వాల్యుయేషన్లకు టాటా ఏఐఏక్రమశిక్షణతో కూడిన మరియు వ్యూహాత్మక విధానం అవసరం మల్టీక్యాప్ మొమెంటం క్వాలిటీ ఇండెక్స్ ఫండ్ అనేది నాణ్యమైన మరియు వైవిధ్యభరితమైన పెట్టుబడుల యొక్క హామీతో మొమెంటం-డ్రైవ్ స్టాక్ ఎంపిక యొక్క ప్రయోజనాలను మిళితం చేసే ఒక ఆలోచనాత్మకంగా రూపొందించబడింది నిర్వహణ సేవలు, ఈ ఫండ్ మా వినియోగదారులను ఫికార్ రహిత జీవితాన్ని ఆస్వాదించడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది.” అన్నారు.


## బడ్జెట్‌లో ఆదాయపు పన్ను రేట్లు తగ్గే అవకాశం

రాబోయే బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను తగ్గించడంపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఉ ప శ మనం కలిగించేందుకు, నెమ్మదించిన ఆర్థికవ్యవస్థలో వినియోగం పెంచేందుకు రూ. 15 లక్షల వరకు సంపాదిస్తున్న వారిపై ఆదాయపు పన్ను తగ్గించడాన్ని సమీక్షిస్తోందని ప్రభుత్వం వర్గాలు తెలిపాయి. ఇదే గనక జరిగితే లక్షలాది మంది వరకు పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం లభిస్తుంది. ప్రత్యేకించి అధిక జీవనవ్యయం కలిగిన నగరవాసులు, కొత్త పన్ను విధానంలో ఇంటి అద్దె మినహాయింపు ఎంచుకునే వారికి ఇది ఎక్కువ లాభించనుంది. ఇప్పటివరకైతే ఆదాపు పన్ను తగ్గింపునకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న బడ్జెట్‌కు ముందు తుది నిర్ణయం తీసుకోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖకు మెయిల్ పంపగా, బదులు రాలేదని రాయిటర్స్ పేర్కొంది. పన్ను తగ్గింపు వల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గినప్పటికీ, ఎక్కువ మంది ప్రజలు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటారని ఆశిస్తోంది.

## అథ్లెటిక్‌లో కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ విద్యార్థుల ప్రతిభ

హైదరాబాద్: అత్యుత్తమ క్రీడా విజయాలు విద్యావిషయక విజయాలతో కూడిన ఒక సంవత్సరాన్ని కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ జరుపుకుంది. తామెంచుకున్న రంగాలలో రాణిస్తున్న విద్యార్థి-అథ్లెట్లకు ప్రోత్సాహక మైదానంగా ఈ క్యాంపస్ గుర్తించబడింది. ఈ సంవత్సరం, పలు జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై రాణిస్తోన్న తమ విద్యార్థుల అసాధారణ ప్రతిభను ప్రదర్శింప చేస్తూనే వారికి స్ఫూర్తి కేంద్రంగా క్యాంపస్ నిలిచింది.

న్యూజిలాండ్‌లో జరిగిన వరల్డ్ స్కేట్ ఓషియానియా మరియు పసిఫిక్ కప్ ఛాంపియన్‌షిప్ 2024లో 18 ఏళ్ల కళాత్మక రోలర్ స్కేటర్ పడిగా తేజేష్ అద్భుతమైన ప్రదర్శనకారుల సరసన నిలిచారు. తేజేష్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్‌లో బంగారు పతకం, సోలో డ్యాన్స్ స్కేటింగ్‌లో రజతం, క్వాడ్ ఫ్రీస్టైల్ ఆర్టిస్టిక్ రోలర్ విభాగంలో కాంస్యం సాధించారు . క్యాంపస్ యొక్క విజయాలకు మరింత వన్నె తెస్తూ , కెఎల్‌హెచ్ బాచుపల్లికి చెందిన అద్భుతమైన స్విమ్మర్ సాయి నిహార్, ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా గేమ్స్‌లో బంగారు పతకంతో పాటు వివిధ ఆల్ ఇండియా పోటీలలో రజతం మరియు కాంస్య పతకాలను సాధించాడు.కెఎల్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారధి వర్మ ఈ విజయాలను కొనియాడుతూ, “యూనివర్శిటీలో మా ఫిలాసఫీ సూటిగా ఉంటుంది: ఉద్దేశ్యంతో అభిరుచిని పెంపొందించడం ద్వారా గొప్పతనాన్ని సాధిస్తాము. తేజేష్, సాయిల విజయాలు, మరియు మా వివిధ క్యాంపస్ల నుండి అనేక మంది పట్టుదల, క్రమశిక్షణ మరియు సమతుల వృద్ధి యొక్క శక్తివంతమైన కలయికకు నిదర్శనం. వారి ఆశయాలకు మద్దతు ఇవ్వడం మరియు వారి విజయాన్ని వేడుక జరుపుకోవడం పట్ల మేము చాలా గర్వంగా ఉన్నాము” అని అన్నారు. సౌత్ జోన్ పోటీలో బంగారు పతకాన్ని సాధించడమే కాకుండా ఆల్-ఇండియా ఇంటర్-యూనివర్శిటీ ఛాంపియన్‌షిప్ 2023-24లో రజత పతకాన్ని సాధించిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు టి . రాహుల్ ఆజాద్ వంటి ఇతర క్రీడా తారలు కూడా క్యాంపస్‌లో ఉన్నారు. అతని ఆదర్శప్రాయమైన ప్రదర్శన, విజయవాడలోని ఏజి కార్యాలయంలో గౌరవనీయమైన ప్రభుత్వ పదవిని సంపాదించిపెట్టింది. అదేవిధంగా, దీపికా మాడుగుల



బ్యాడ్మింటన్‌లో రాణించి, సీనియర్ జాతీయ పోటీలో బంగారు పతకం మరియు దక్షిణ మధ్య రైల్వేలో వుద్యోగం సంపాదించింది.సిహెచ్ ప్రణతి ఈ సంవత్సరం వివిధ రాష్ట్ర మరియు జాతీయ ఛాంపియన్‌షిప్‌లలో పదకొండు పతకాలను సాధించడం ద్వారా తన అసాధారణమైన రైఫిల్ షూటింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అదనంగా, విశిష్ట టేబుల్ టెన్నిస్ ఆటగాడు అయిన వృషిన్, గత సంవత్సరం ప్రారంభంలో జరిగిన స్టేట్ ర్యాంకింగ్ టోర్నమెంట్ మరియు ఇంటర్నేషనల్ మెన్స్ టీమ్ ఈవెంట్‌లో బంగారు పతకాన్ని సాధించడం ద్వారా క్యాంపస్ గౌరవాన్ని మరింతగా ఇనుమడింప చేసాడు. అతని విజయ పరంపర అంతర్జాతీయ పురుషుల సింగిల్స్‌లో కాంస్యం, మిక్స్డ్ డబుల్స్‌లో రజతంతో కొనసాగింది మరియు మిక్స్డ్ డబుల్స్ మరియు పురుషుల టీమ్ ఈవెంట్‌లో అదనపు కాంస్య పతకాలతో సంవత్సరాన్ని ముగించాడు.

డాక్టర్ ఎల్. కోటేశ్వరరావు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, మరియు కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లోని క్రీడా విభాగాధిపతి డాక్టర్. ఈ . రాజగోపాల్, వివిధ పోటీ స్థాయిలలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని స్థిరంగా ప్రోత్సహిస్తున్నారు మరియు విద్యార్థులు వారి అథ్లెటిక్ మరియు అకడమిక్‌ను సమర్థవంతంగా సమతుల్యం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. కెఎల్‌హెచ్ క్యాంపస్ యువ క్రీడాకారులకు మద్దతు వ్యవస్థలను అందించడం ద్వారా అత్యుత్తమ సంస్కృతిని ప్రోత్సహిస్తూనే ఉంది, వారు మైదానంలో మరియు వారి విద్యాపరమైన ప్రయత్నాలలో తమ అత్యుత్తమతను సాధించేలా చూస్తారు.కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ, హైదరాబాద్ మరియు విజయవాడలో క్యాంపస్‌లతో, టీచింగ్, రీసెర్చ్ మరియు నాయకత్వ అభివృద్ధిలో దాని శ్రేష్ఠత పరంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంస్థగా తనను తాను తీర్చిదిద్దు కోవటానికి కట్టుబడి ఉంది. 25% నుండి 100% వరకు ట్యూషన్ మినహాయింపులను అందించే స్పోర్ట్స్ స్కాలర్‌షిప్‌లను అందించడం ద్వారా విశ్వవిద్యాలయం విద్యార్థి అథ్లెట్లకు చురుకుగా మద్దతు ఇస్తుంది.

# సినిమా వారిని భయపెట్టి మంచి చేసుకోవాలనుకోవద్దు

● శ్రీతేజ్‌ను పరామర్శించిన హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు ● శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇవ్వాలని కేసీఆర్ ఆదేశించారని హరీశ్ వెల్లడి ● సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సినిమా వాళ్లను భయపెట్టడం ద్వారా మంచి చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించడం సరికాదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హితవు పలికారు. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సికింద్రాబాద్‌లోని కిమ్స్‌లో ఉన్న శ్రీతేజ్‌ను హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు కిమ్స్ డాక్టర్లు చెప్పారన్నారు. అతను త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు చెప్పారు. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇవ్వాలని కేసీఆర్ చెప్పారని వివరించారు. రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శించారు. గురుకులాలు, హాస్టళ్లలో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం ఎందుకు పరామర్శించడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు. ఓ మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడని, అందుకు కారణమైన తన సోదరుడిని సీఎం ఎందుకు అరెస్ట్ చేయించలేదని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానమేనని సీఎం చెబుతున్నారని, మరి తన సోదరుడిపై చర్యలు ఏవి? అని ప్రశ్నించారు.



# సీఎంతో సినీ ప్రముఖుల భేటీ

● ఇక పై బెనిఫిట్ షోలు బంద్ ● పుష్ప-2 సినిమాపై అందుకే సీరియస్ అయ్యాం ● అసెంబ్లీలో చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నాం ● అల్లు అర్జున్, రామ్ చరణ్ ఇద్దరూ చిన్నప్పటి నుంచి తెలుసన్న రేవంత్ ● ఇద్దరూ తనతో కలిసి తిరిగిన వారే అని వ్యాఖ్య ● అందరూ చట్ట ప్రకారం వ్యవహరించాలనేదే తన విధానమన్న సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీలో చెప్పిన మాటకే తాను కట్టుబడి ఉన్నట్లు రేవంత్ తేల్చి చెప్పారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, టికెట్ రేట్లు, బెనిఫిట్ షోలు సహా పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. బెనిఫిట్ షోలు ఉండవని సీఎం చెప్పడంతో కనీసం సంక్రాంతి సినిమాలకైనా అవకాశం ఇవ్వాలని సినీ పెద్దలు కోరగా.. కుదరదని సీఎం తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్ ఘటనను సీఎం ప్రస్తావించారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదని సినీ పెద్దలకు ఆయన స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటామని చెప్పారు. అభిమానుల్ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే అని చెప్పారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని వారికి స్పష్టం చేశారు. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్, హీరోలు వెంకటేశ్, నాగార్జున సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "సినీ పెద్దలు చిత్ర పరిశ్రమ సమస్యలను మా దృష్టికి తెచ్చారు. వారి అనుమానాలు, అపోహలు, ఆలోచనలను మాతో పంచుకున్నారు. ఎనిమిది సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీస్ గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు సినిమా పరిశ్రమకు ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. పరిశ్రమ బాగుండాలని కోరుకున్నాం. ఐటీ, ఫార్మాతోపాటు చిత్ర పరిశ్రమ మాకు ముఖ్యం. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును ఏర్పాటు చేశాం. ప్రభుత్వం, సినిమా పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండేందుకు దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. సినీ పరిశ్రమ సైతం కమిటీని ఏర్పాటు చేసుకోవాలి.

ఇబ్బంది పెట్టొద్దు..

తెలంగాణలో ఎక్కడైనా షూటింగ్ చేసుకుని హైదరాబాద్‌కు రెండు గంటల్లో రావొచ్చు. రాష్ట్రంలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజాన్ని ప్రమోట్ చేయండి. టెంపుల్ టూరిజానికి సహకరించండి. ఇక మీదట ఆలయాల్లో షూటింగ్స్ చేసుకోండి. ప్రభుత్వం సగటు ప్రేక్షకుడిని దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తుంది. ప్రేక్షకుడికి అందుబాటులో సినిమా ఉండాలి. టికెట్ ధరలు ప్రేక్షకులు చూసే విధంగా ఉండాలి. ధరల పెంపునకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టొద్దు. సినిమా రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుంది. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపుపై మా విధానాన్ని ఇప్పటికే ప్రకటించాం. దానిపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేం. మా ప్రభుత్వం పరిశ్రమకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

సహకరించండి..

గంజాయి, డ్రగ్స్‌తోపాటు సామాజిక అంశాలపైనా సినిమా పరిశ్రమ ప్రచారం చేయాలి. పరిశ్రమకు ఏది చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తాం. సినీ పరిశ్రమను ప్రోత్సాహించడమే మా ముఖ్య ఉద్దేశం. ముఖ్యమంత్రిగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత నాది. నాకు వ్యక్తిగత ఇష్టాయిష్టాలు లేవు. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం. ముంబైలో వాతావరణం కారణంగా బాలీవుడ్ అక్కడ స్థిరపడింది.

గ్రాండ్‌గా సదస్సు..

కాస్మోపాలిటన్ సిటీల్లో హైదరాబాద్ బెస్ట్ సిటీ. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు ఉండాలి. హైదరాబాద్‌లో పెద్ద సదస్సు ఏర్పాటు చేసి ఇతర సినిమా పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. పరిశ్రమను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లడమే మా ఉద్దేశం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో పతకాలు తెచ్చుకోలేకపోతోంది. స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని" చెప్పారు.



**అల్లు అర్జున్ పై నాకెందుకు కోపం ఉంటుంది: రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ప్రస్తావన రావడంతో రేవంత్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ పై తనకు కోపం ఎందుకుంటుందని ఆయన ప్రశ్నించారు. అల్లు అర్జున్, రామ్ చరణ్ ఇద్దరూ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని చెప్పారు. వారిద్దరూ తనతో కలిసి తిరిగిన వారే అని అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ అందరూ చట్ట ప్రకారం వ్యవహరించాలనేది తన విధానమని చెప్పారు. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ కు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సినీ పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో చేశాయని... ఆ వారసత్వాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఐటీ, ఫార్మా మాదిరే సినీ పరిశ్రమను కూడా ప్రోత్సహిస్తామని తెలపారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

● రిజర్వేషన్ల అంశం తేలేవరకు ఫలితాలు ప్రకటించకుండా చూడాలని పిటిషన్లు ● హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు ● విచారించి.. పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు



తెలంగాణబ్యూరో ప్రతినిధి:గ్రూప్ -1 పరీక్షలపై కొంతమంది అభ్యర్థులు వేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అంశం తేలేవరకు గ్రూప్ 1 పరీక్ష ఫలితాలను ప్రకటించకుండా చూడాలని అభ్యర్థులు తమ పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆ పిటిషన్‌లలో కోరారు. విచారించిన న్యాయస్థానం వారి పిటిషన్లను కొట్టివేసింది.

## అమిత్‌షా ఇప్పటికైనా తప్పును ఒప్పుకో

### మాజీ ఎంపీ వీ హన్మంతారావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీ సౌత్ ఆఫ్రికా నుంచి భారతదేశానికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అసమానత్వం, పేదలకు అన్యాయం జరుగుతుందని తెలుసుకున్నారని.. 1924 లో ఏఐసీసీ అధ్యక్షుడు అయ్యారని మాజీ ఎంపీ హనుమంతరావు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. అహింస పద్ధతిలో స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర మహాత్మా గాంధీ పోషించారన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌ను అవమానిస్తున్నారని మండిపడ్డారు. భారతరత్నకు గౌరవం ఇస్తున్నాం అన్నప్పుడు అమిత్ షా అటువంటి వాఖ్యలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. అంబేద్కర్ బలహీన వర్గాల దేవుడన్నారు. అంటరాని తనం నుంచి విముక్తి చేసేందుకు రిజర్వేషన్ ఇచ్చిన దేవుడు అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు. తరులు అంబేద్కర్‌ను అవమానిస్తే.. కేసులు పెట్టి జైల్లో వేసేవారన్నారు. కానీ హోం మంత్రి అమిత్ షా మీద చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా ఇప్పటికైనా తప్పు చేశానని ఒప్పుకొని క్షమాపణలు అడగాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద అవమానం తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పకపోతే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. అమిత్ షా మీద ఎస్సి, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. దీని మీద ఆర్ఎస్ఎస్, బీజేపీ మాట్లాడటం లేదన్నారు. సంధ్య థియేటర్ ఘటన గురించి బీజేపీ ఐటీ సెల్‌లో పని చేసే వ్యక్తి చెప్పిన వ్యాఖ్యలపై వీహెచ్ అభ్యంతరం తెలిపారు. హీరో అల్లు అర్జున్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని సదరు వ్యక్తి ఆరోపిస్తున్నాడని తెలిపారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ది బ్లాక్ మెయిల్ కల్చర్ కాదని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రభుత్వాలు కూల్చడమే లక్ష్యమని అన్నారు. కుల గణన బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు చేయడం లేదని వీ. హనుమంతరావు ప్రశ్నించారు

## జనవరి 1 నుంచి తెలంగాణలో ఆ బ్యాంకులు కనబడవు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ గ్రామీణ బ్యాంకు, ఏపీజీవీబీ బ్యాంకు సేవల్లో నాలుగు రోజుల పాటు అంతరాయం కలుగనుంది. ఆన్‌లైన్ సేవలు, యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర సేవలకు 28 నుండి 31 వరకు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై.శోభ వెల్లడించారు.

TGB Mobile Banking

## తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

● టాలీవుడ్ పెద్దలతో తెలంగాణ సీఎం రేవంత్ భేటీ ● తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందన్న ఛార్మీ ● వారి విజనరీ నాయకత్వం అభినందనీయం అంటూ ట్వీట్ ● కలసికట్టుగా చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేద్దామంటూ పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టాలీవుడ్ సినీ ప్రముఖులతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు సమావేశం కావడం పట్ల ప్రముఖ నటి, నిర్మాత ఛార్మీ కౌర్ స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ట్వీట్ చేశారు. వారి విజనరీ నాయకత్వం, చిత్ర పరిశ్రమ పట్ల వారి స్థిరమైన నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సినీ పరిశ్రమకు, సమాజానికి లబ్ధి చేకూర్చే సంక్షేమ కార్యక్రమాల పట్ల చైతన్యం కలిగించేందుకు మనస్ఫూర్తిగా తోడ్పాటు అందిస్తాను. కీలకమైన సామాజిక సమస్యలపై అవగాహన కలిగించేందుకు కట్టుబడి ఉంటాను. చిత్ర పరిశ్రమ ఉజ్వల భవిష్యత్తుకు కలసికట్టుగా కృషి చేద్దాం" అని ఛార్మీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# కర్త, కర్మ, క్రియ..కేటీఆరే!

● ఆయన ఆదేశాలతోనే నిధుల మళ్లింపు ● సీనియర్ ఐఏఎస్ దానకిశోర్ వాంగ్మూలం! ● ఫార్ములా-ఈ రేసు కేసులో కీలక పరిణామం ● నాలుగు గంటల పాటు ప్రశ్నించిన ఏసీబీ ● పలు అంశాలకు సంబంధించి ఆధారాల సేకరణ ● అరెస్టు వద్దంటూ ప్రభుత్వానికి అరవింద్ వినతులు ● అప్రూవర్‌గా మార్చుకునే యోచనలో ఏసీబీ ● ఆయన విచారణ తర్వాత కేటీఆర్‌కు నోటీసులు ● కోర్టు తదుపరి ఉత్తర్వుల అనంతరమే?




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫార్ములా-ఈ కారు రేసు కేసులో కేటీఆర్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాతపూర్వక ఫిర్యాదు ఇచ్చిన ఐఏఎస్ అధికారి దానకిశోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. ఏసీబీకి చెందిన సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) బృందం దానకిశోర్ నుంచి కీలక ఆధారాలు సేకరించింది. రేసుకు సంబంధించి నాటి ప్రభుత్వానికి, బ్రిటన్‌కు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థకు మధ్య జరిగిన ఒప్పందాలు, ఇన్‌వాయిసులు, 2023 సెప్టెంబరు 27న నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అర్విందకుమార్ నాటి మంత్రి కేటీఆర్‌కు పంపిన ఫైల్ ప్రతులను ఏసీబీ అధికారులు తీసుకున్నారు. దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్న ప్రతి అంశానికి సంబంధించిన ఆధారాలనూ సేకరించారు. మూడు రోజుల క్రితం సాయంత్రం దాదాపు నాలుగు గంటలపాటు దానకిశోర్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం తమకు అందుబాటులో ఉన్న ఫైళ్ల ప్రకారం నిధుల మళ్లింపు అంతా నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. దీనికి కర్త, కర్మ, క్రియ అంతా నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆరేనని దానకిశోర్ స్పష్టం చేసినట్లు సమాచారం. నోట్ ఫైల్ తర్వాత ఒప్పందం జరగడానికి నెలపైగానే సమయం పడితే, అంతకుముందే నిధులు విడుదల చేయడం పూర్తిగా నిబంధనల ఉల్లంఘనేనని, అనుమానాస్పద వ్యవహారమని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఎఫ్ఈవోకు, పురపాలక శాఖకు మధ్య గత ఏడాది అక్టోబరు 30న ఒప్పందం జరగ్గా.. అక్టోబరు3, 11వ తేదీల్లోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి రూ.46 కోట్లను ఎఫ్ఈవోకు పంపడంపై ఏసీబీ అధికారులు స్పష్టత తీసుకున్నట్లు సమాచారం.

సీఎసను పరిగణనలోకి తీసుకోకుండానే..

ఏ శాఖకు సంబంధించి అయినా నాన్ బడ్జెట్ నిధులు వాడాలంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాచారం ఇచ్చి ఫైళ్లను ఆర్థిక శాఖకు పంపాల్సి ఉంటుందని, సీఎం లేదా సంబంధిత మంత్రి ఆమోదిస్తేనే ఇది సాధ్యం అవుతుందని, కేటీఆర్ ఆదేశాల మేరకే తాను నిధులను పంపానని అర్విందకుమార్ అంగీకరించిన విషయాన్ని దానకిశోర్ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. అర్విందకుమార్ అప్పట్లో పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో ఉండడంతో సీఎసని కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఫైళ్లను నడిపించారని తెలుస్తోంది. గత ఏడాది జనవరిలో శాంతికుమారి సీఎసగా నియమితులైనప్పటికీ పురపాలకశాఖ ఫైళ్లు ఆమె వద్దకు రాకుండానే పరుగులు తీసేవని సమాచారం. ఈ క్రమంలో అర్విందకుమార్‌ను విచారించిన తర్వాతే కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకటిరెండు రోజుల్లో అర్విందకుమార్‌కు నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే హైకోర్టు కేటీఆర్‌కు ఇచ్చిన గడువు ఈ నెల 30నముగుస్తుండడంతో ఆ తర్వాతే నోటీసులకు వెళ్లాలా? అని కూడా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ కేసు నుంచి తనను బయటపడేయాలని, అరెస్టు వరకు వెళ్లకుండా చూడాలని అర్విందకుమార్ ప్రభుత్వానికి సందేశాలు పంపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను అప్రూవర్‌గా మార్చుకొని దర్యాప్తులో ముందుకు వెళ్లే యోచన కూడా చేస్తున్నట్లు సమాచారం. హైకోర్టు గడువు కొద్ది రోజులే ఉన్న క్రమంలో కేటీఆర్‌కు ముందే నోటీసులు ఇవ్వడం వల్ల ఎక్కువ ప్రచారం వచ్చే అవకాశం ఉంటుందని, కోర్టు తదుపరి ఉత్తర్వుల వరకు ఆగి, ముందుకు వెళ్లడం మంచిదని రాజకీయ వర్గాలు ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తోంది.

# వాహనదారులకు ఝులక్..

● ఇటీవల వాహనదారులు చాలాన్లు చెల్లిస్తే ● పెద్ద ఎత్తున రాయితీ అని సోషల్ మీడియాలో వైరల్ ● దాన్ని నివృత్తి చేస్తూ ప్రకటించిన పోలీసు అధికారులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చలాన్లు కట్టండయా అంటే.. ఒక్కరూ కట్టలేదు.. అదేమంటే.. గతంలో ఇచ్చినట్లుగా ఇప్పుడు కూడా ఆఫర్లు ఇస్తారేమోననే ఆశ. ఆ ఆశల నేపథ్యంలోనే సోషల్ మీడియాలో ఒక మెసేజ్ వైరల్ అవుతోంది. దీంతో జనాలు అబ్బ.. ఆఫర్ వచ్చేసిందోచ్ అని సంబరపడిపోయారు. కానీ, ఇంతలోనే ట్రాఫిక్ పోలీసులు సంచలన ప్రకటన విడుదల చేశారు. అదేంటో ఈ కథనంలో తెలుసుకోండి. మీ వాహనానికి ట్రాఫిక్ పోలీసులు చలాన్లు వేశారా మీ వాహనంపై చలాన్లు భారీగా పేరుకుపోయాయా ఆ చలాన్లను ఇంకా క్లియర్ చేయలేదా ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ ఎలాగూ ఆఫర్ ప్రకటిస్తుంది కదా అప్పుడు కట్టేద్దాంలే అని భావిస్తున్నారా.. ట్రాఫిక్ పోలీసులు ప్రకటించే ఆఫర్ కోసం వెయి కళ్లతో ఎదురు చూస్తున్నారా? అయితే, మీ ఎదురు చూపులకు ఫలితం ఉండదిక. అవును.. తాజాగా ట్రాఫిక్ పోలీసులు ఈ అంశంపై బాంబ్ లాంటి వార్త పేల్చేశారు. ఆఫర్స్ గీఫర్స్ లేవు. ఉన్న చలాన్లన్నీ కట్టాల్సిందేనంటూ స్పష్టమైన ప్రకటన విడుదల చేశారు.

ట్రాఫిక్ పెండింగ్ చలాన్లను ఆఫర్‌లో కట్టేద్దాంలే అని భావిస్తున్న వాహనదారులకు బిగ్ షాక్ ఇచ్చారు ట్రాఫిక్ పోలీసులు. రాయితీ అంశంపై ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ట్రాఫిక్ పెండింగ్ చలాన్లపై రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇస్తుందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తేల్చి చెప్పింది. ఆ వార్తలను నమ్మొద్దని పోలీసులు స్పష్టం చేశారు. ట్రాఫిక్ పెండింగ్ చలాన్లపై ఎలాంటి రాయితీ ఇవ్వడం లేదని క్లారిటీ ఇచ్చారు పోలీసులు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారాన్ని మాత్రమే వాహనదారులు నమ్మాలని సూచించారు. వాహనదారులకు అనుమానాలు ఉంటే.. టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. చలాన్లు కట్టండయా అంటే.. ఒక్కరూ కట్టలేదు.. అదేమంటే.. గతంలో ఇచ్చినట్లుగా ఇప్పుడు కూడా ఆఫర్లు ఇస్తారేమోననే ఆశాభావం వ్యక్తం చేస్తూ వచ్చారు వాహనదారులు. గతంలో రెండు పర్యాయాలు ట్రాఫిక్ చలాన్లపై భారీగా డిస్కౌంట్స్ ప్రకటించింది ప్రభుత్వం. అదే మాదిరిగా ఈసారి కూడా ప్రకటిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆ ఆశల నేపథ్యంలోనే సోషల్ మీడియాలో ఒక మెసేజ్ వైరల్ అవుతోంది. ట్రాఫిక్ పెండింగ్ చలాన్లపై భారీగా డిస్కౌంట్ ప్రకటించారంటూ ఆ వైరల్ మెసేజ్ సారాంశం. ఇంకేముంది.. అది చూసిన జనాలు.. అబ్బ.. ఆఫర్ వచ్చేసిందోచ్ అని సంబరపడిపోయారు. కానీ, ఇంతలోనే ట్రాఫిక్ పోలీసులు సంచలన ప్రకటన విడుదల చేశారు. ఆఫర్ గీఫర్ ఏం లేదని తేల్చి చెప్పారు. అలాంటిదేమైనా ఉంటే.. అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటిస్తామని.. అక్కడ మాత్రమే చూసుకోవాలని స్పష్టం చేశారు. ఆశపడి.. ఆవేశపడ్డారో.. సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి మీ డబ్బులన్నీ కోల్పోవడం ఖాయం అని హెచ్చరికలు జారీ చేశారు.

# రోడ్డు ప్రమాదాలకు నిలయం

● రహదారిపైనే నిలుపుతున్న వాహనాలు
● డ్రైవర్ల నిర్లక్ష్యంతో పోతున్న ప్రాణాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లాలో చివరగా ఉన్న కోదాడ మండలంలో పలు చౌరస్తాలు, మలుపులు ప్రమాదాలకు అలవాలంగా నిలుస్తున్నాయి. రామాపురం క్రాస్‌రోడ్డు నుంచి కొమరబండ వరకు 15 కిలోమీటర్ల పరిధిలోని ఈ హైవేపై నవంబరు 20 నుంచి నెల వ్యవధిలో 13 ప్రమాదాలు జరగ్గా అందులో నలుగురు మృతి చెందారు. 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎక్కువగా ప్రమాదాలు కొమరబండ-దుర్గాపురం రోడ్డు జంక్షన వద్ద జరుగుతున్నాయి. జాతీయ రహదారి నుంచి కోదాడకు వచ్చేందుకు అండర్‌పాస్ వంతెన లేకపోవడంతో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి సమయాల్లో జరుగుతున్నాయి. కొమరబండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లాలంటే జాతీయరహదారిని దాటిల్సిన పరిస్థితి. విజయవాడ వైపు నుంచి కోదాడ పట్టణంలోకి రావాలంటే జాతీయ రహదారిని దాటాలి. ఈ క్రమంలో పాదాచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల దోరకుంట వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ట్యాంకర్ పెద్దశబ్దాలతో పేలిపోయింది. దీంతో పక్కన వెళ్లే వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. హైవేపై పెట్రోలింగ్ వాహనాలు మచ్చుకు కూడా కనిపించడం లేదని వాహనదారులు తెలిపారు. ఇదిలాఉండగా కొమరబండ, కట్టకొమ్మగూడెం బైపాస్, దుర్గాపురం, రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా ఇటీవల ప్రారంభమయ్యాయి. మరోవైపు హైదరాబాద్-విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారిపై ప్రధాన మండలాల్లో యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం ఒకటి. ఈ మండల పరిధిలోని తుప్రానపేట నుంచి గుండ్లబావి వరకు 27కిలోమీటర్ల మేర హైవే విస్తరించి ఉంది. రహదారి వెంబడి ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపైనే హోటళ్లు ఉండడం, టిఫిన, భోజనాల కోసం రోడ్డు పక్కన వాహనాలు నిలుపుతున్నారు. లింగోజిగూడెం, చౌటుప్పల్, ఎల్లగిరి, దండుమల్కాపురం ప్రాంతాల్లో వాహనాలు ఎక్కువగా రోడ్లపైన నిలుపుతున్నారు. రోడ్డు పక్కన నిలిచి ఉన్న వాహనాలను వెనుక వైపు నుంచి వచ్చే వాహనాలను గమనించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

కనిపించని పెట్రోలింగ్

చౌటుప్పల్ జాతీయ రహదారిపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెండు పెట్రోలింగ్ వాహనాలు ట్రాఫిక్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మరో పెట్రోలింగ్ వాహనాలు జాతీయ రహదారికి తిరగడానికి కేటాయించారు. హైవేపై ఏదో ఒక చోట పెట్రోలింగ్ వాహనాలు నిలిపి తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. రోడ్ల వెంట నిలిపిన డ్రైవర్లను చూసీచూడనట్లు వదిలేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

హైవే నిర్వహణ అస్తవ్యస్తం

కేతేపల్లి : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి నిర్వహణ ఆరు నెలల నుంచి అస్తవ్యస్తంగా మారింది. 2011-12లో ఈ రహదారి విస్తరణ పనులు పూర్తి చేసిన జీఎమ్మార్ సంస్థ గత ఆరు నెలల క్రితం వరకూ ఈ రహదారిపై టోల్ వసూలు, రహదారి నిర్వహణ పనులు చూసేది. ఆరు నెలల క్రితం రహదారి నిర్వహణ, టోల్ వసూలు నుంచి జీఎమ్మార్ తప్పుకోవడంతో టోల్ వసూలు, రహదారి నిర్వహణలను ఎన్‌హెచ్‌ఏఐ వేర్వేరు సంస్థలకు తాత్కాలిక ప్రాతిపదికన అప్పగించింది. నాటి నుంచి ఈ హైవే నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. ఈ క్రమంలో రహదారిపై ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలిపి వేస్తున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. ఏదైనా వాహనం పాడై రోడ్డుపై నిలిచిపోతే గతంలో హైవే పెట్రోలింగ్ వాహనం సదరు వాహనాన్ని రోడ్డు పక్కకు తరలించేది. ఇతర వాహనాలు దానికి ఢీకొని ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యలు తీసుకునేది. ప్రస్తుతం అలాంటిదేమీ లేకపోవడంతో డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుతున్నారు. హైవేపై డివైడర్ల వెంట, వైవే వెంట గల గ్రామాల్లోని సర్వీసు రోడ్లపైన పేరుకపోయిన ఇసుక, మట్టిని తొలగించే వారు సైతం లేకుండాపోయారు. దీంతో హైవే, గ్రామాల్లోని సర్వీసు రోడ్లు మట్టిరోడ్లను తలపిస్తున్నాయి. హైవేపై ఎడమ వైపున ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు గల రోడ్డు పూర్తిగా మట్టితో నిండిపోయి బ్రైక్ వేస్తే వాహనాలు జారి పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే రహదారిపై ఇరువైపులా ప్రయాణించే వాహనాల హెడ్‌లైట్ల వెలుతూ రాత్రివేళల్లో ఎదుటి వాహనాలపై పడకుండా ఉండేందుకు హైవే మధ్యలో గల డివైడర్‌పై పెంచిన పూల మొక్కలకు నీరు పోసేవారు లేకపోవడంతో పెద్ద ఎత్తున మొక్కలు ఎండిపోతున్నాయి.

ఎక్కడపడితే అక్కడే

కోదాడ : కోదాడ- జడ్చర్ల రాష్ట్ర రహదారిపై అతివేగంతో కూడిన డ్రైవింగ్, రహదారిపై వాహనాలను నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చిలుకూరు మండలంలో బాలాజీనగర్ నుంచి ముక్త్యాల కాల్వ వరకు ఎనిమిది కిలోమీటర్ల హైవే ఉంది. కొత్తగా నిర్మించిన రహదారిపై డివైడర్ లేకపోవడం, డివైడర్లు, ప్రధానజంక్షన్ల వద్ద సూచిక బోర్డులు లేకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలంలో రాయినిగూడెం బ్రిడ్జి నుంచి ఎల్‌బీ నగర్ వరకు 14 కిలోమీటర్ల రహదారి ఉండగా ఈ ఏడాదిలో 23 ప్రమాదాలు జరగ్గా అందులో 11మంది చనిపోయారు. 15 మంది క్షతగాత్రులయ్యారు. ప్రధానంగా రాయినిగూడెం, అప్పన్నపేట, అప్పిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు, ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రమాదాలు జరుగుతున్నాయి. హుజూర్‌నగర్ పరిధిలో నాలుగు ప్రమాదాలు జరగ్గా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

అమ్మో...హైదరాబాద్-వరంగల్ హైవే

భువనగిరి టౌన: యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ పరిధిలోని నాలుగు కిలోమీటర్ల మేర విస్తరించిన హైదరాబాద్-వరంగల్ జాతీయరహదారి ప్రమాదాలకు నెలవుగా మారి ంది. ఈ ఏడాదిలో 29 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 11 మంది మృతి చెందారు. 40 మంది వరకు గాయపడ్డారు. సింగన్నగూడెం చౌరస్తా, రామకృష్ణాపురం క్రాస్‌రోడ్, రేణుక ఎల్లమ్మ, స్వర్ణగిరి ఆలయాల జంక్షన, డాల్ఫిన హోటల్ ప్రమాదాలకు కేంద్రాలుగా ఉన్నాయి. తాజాగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. రహదారి పక్కనే పలు కారణాలతో ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేస్తుండడం, రాంగ్ డ్రైవింగ్ మితిమీరిన వేగం, తదితర కారణాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దశలవారీగా పెట్రోలింగ్, నిర్వహిస్తున్నా ప్రమాదాలు తగ్గడం లేదు.

ఒక్క మండలంలో ఏడాదిలో 9 మంది

వేములపల్లి: నల్లగొండ జిల్లా పరిధిలో నార్కట్‌పల్లి నుంచి దామరచర్ల మండలం వరకు విస్తరించి ఉన్న నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు 92 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రోడ్డు నిర్మాణ సమయంలో మూలమలుపుల వద్ద, రహదారికి చేరుకొనే పలు రోడ్ల వద్ద సాంకేతిక జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో వేముపల్లి మండలంలో 18 ప్రమాదాలు చోటుచేసుకోగా 9 మంది మృత్యువాతపడ్డారు.

# క్రికెట్ ప్రపంచాన్ని కుదిపేసిన వివాదాలు..!




నిన్న జరిగింది.. రేపు గుర్తొస్తే జ్ఞాపకం. ఈ ఏడాదంతా జరిగింది ఒక్కరోజు గుర్తుచేసుకుంటే మననం. 365 రోజులు.. ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత. ఒక్కో ఘటనకు ఒక్కో విశిష్టత. ఇందులో మంచి ఉంది.. చెడు ఉంది. ఒక్కో ఘటన ఓ గుణపాఠం. మంచి మరిచిపోయినా పర్వాలేదు కానీ చేసిన తప్పును.. దాని నుంచి నేర్చుకున్న గుణపాఠాన్ని మరవద్దు. జెంటిల్ మేన్ గేమ్ అయిన క్రికెట్లోనూ వివాదాలు చోటు చేసుకున్నాయి. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేయగా.. కేఎల్ రాహుల్ను లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా కెమెరాల ముందే మందలించాడు. ఆస్ట్రేలియా గడ్డపై సిరాజ్, ట్రావిస్ హెడ్ గొడవపడ్డారు. పాకిస్థాన్ స్టార్ పేసర్ హ్యారీస్ అభిమానులతో గొడవపడగా.. సంజయ్ మంజ్రేకర్ మహమ్మద్ షమీపై నోరు పారేసుకున్నాడు. మొత్తం 5 వివాదాలు ఈ ఏడాది క్రికెట్ ప్రపంచాన్ని కుదిపేసాయి. వివరాలలోకి వెళితే....

## అభిమానులతో హ్యారీస్ రౌఫ్ గొడవ..

పాకిస్థాన్ పేసర్ హ్యారీస్ రౌఫ్ ఓ అభిమానితో గొడవపడ్డాడు. అమెరికా వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. తన సతీమణితో వెళ్తుండగా ఓ అభిమాని హ్యారీస్ రౌఫ్ను టీ20 ప్రపంచకప్ వైఫల్యాన్ని ప్రస్తావిస్తూ కామెంట్ చేశాడు. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన హ్యారీస్ రౌఫ్ సదరు అభిమానిపైకి దూసుకొచ్చాడు. అతని సతీమణి అడ్డుకున్నా వినలేదు. 'నువ్వు భారత అభిమానివి కదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేయగా.. సదరు వ్యక్తి పాకిస్థాన్ అభిమానిని'అని చెప్పిన వీడియో వైరల్గా మారింది.



## హార్దిక్ పాండ్యాకు అవమానం..

ఐపీఎల్ 2024 సీజన్కు ముందు ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించిన ఆ జట్టు మేనేజ్మెంట్ హార్దిక్ పాండ్యాను కెప్టెన్ గా ఎంపిక చేసింది. ఈ నిర్ణయాన్ని తప్పుబట్టిన ఆ జట్టుకు చెందిన కొందరు అభిమానులు.. హార్దిక్ పాండ్యాను గేలి చేశారు. ఐపీఎల్ 2024 సీజన్ ముగిసే వరకు ప్రతీ మ్యాచ్లో అతన్ని ఇబ్బంది పెట్టారు.
భారత క్రికెట్ చరిత్రలోనే సొంత ఆటగాడిని గేలి చేయడం ఇదే తొలిసారి. హార్దిక్ను ఎగతాళి చేయవద్దని రోహిత్ శర్మ చెప్పినా ఫ్యాన్స్ వినలేదు. కానీ భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో హార్దిక్ పాండ్యా కీలక పాత్ర పోషించడంతో అతన్ని గేలి చేసిన అభిమానులే.. ప్రశంసల జల్లు కురిపించారు. కొందరు సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు కూడా చెప్పారు.

## సిరాజ్ X ట్రావిస్ హెడ్..

ఐదు టెస్ట్ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య అడిలైడ్ వేదికగా జరిగిన మ్యాచ్లో సిరాజ్, ట్రావిస్ హెడ్ గొడవపడ్డారు. ఈ మ్యాచ్లో సెంచరీ చేసిన ట్రావిస్ హెడ్ను ఔట్ చేసిన సిరాజ్.. ఆగ్రహంగా సంబరాలు చేసుకున్నాడు. ఈ సెలెబ్రేషన్స్కు విసుగెత్తిపోయిన ట్రావిస్ హెడ్ నోటికి పనిచెప్పాడు. దాంతో మరింత ఆగ్రహానికి గురైన సిరాజ్.. బయటకు వెళ్లాలని సైగలు చేశాడు.ఆ తర్వాత బాగా బౌలింగ్ చేశావని మెచ్చుకుంటే సిరాజ్ తిట్టాడని ట్రావిస్ హెడ్ తెలిపాడు. అయితే ఇది అబద్ధమని, ట్రావిస్ హెడ్ మెచ్చుకోలేదని సిరాజ్ స్పష్టం చేశాడు. హద్దులు ధాటిన ఈ ఇద్దరిపై ఐసీసీ చర్యలు తీసుకుంది. మహమ్మద్ షమీ మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించడంతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. ట్రావిస్ హెడ్కు కేవలం డీ మెరిట్ పాయింట్స్ మాత్రవే విధించింది.




## రాహుల్ను తిట్టిన సంజీవ్ గోయెంకా..




ఐపీఎల్ 2024 సీజన్ లో సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్ చిత్తుగా ఓడటంతో ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా తీవ్రంగా హర్ట్ అయ్యాడు. టీవీ కెమెరాల ముందే లక్నో కెప్టెన్ అయిన రాహుల్ను తిట్టాడు. ఈ మ్యాచ్లో హైదరాబాద్ రికార్డ్ స్కోర్ చేయడాన్ని గోయెంకా తట్టుకోలేకపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కాగా.. గోయెంకాపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాడు. ఈ ఘటనతో తీవ్రంగా హర్ట్ అయిన రాహుల్.. ఏకంగా ఆ జట్టునే వీడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాహుల్ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 14 కోట్లకు తీసుకుంది. తమ జట్టును వీడిన రాహుల్పై గోయెంకా పరోక్షంగా విమర్శలు గుప్పించాడు.

## షమీ X సంజయ్ మంజ్రేకర్



ఐపీఎల్ 2025 మెగా వేలంలో మహమ్మద్ షమీ తక్కువ ధర పలుకుతాడని సంజయ్ మంజ్రేకర్ జోస్యం చెప్పాడు. గతేడాదిగా అంతర్జాతీయ క్రికెట్కు దూరంగా ఉండటంతో పాటు గాయాలతో సతమతమవుతున్న నేపథ్యంలో అతని కోసం ఫ్రాంచైజీలు ఎక్కువ ఖర్చు చేయలేవన్నాడు. ఈ వ్యాఖ్యలపై షమీ ఘాటుగా బదులిచ్చాడు.ఇక్కడ తాగొచ్చు.. ఆడొచ్చు!"ఇక్కడ తాగొచ్చు.. ఆడొచ్చు!"బాబాకీ జై.. నీ అతి తెలివిని కాస్త దాచుకో సంజయ్. ఎవరికైనా జాతకం కావాలంటే సంజయ్ మంజ్రేకర్ను కలవండి'అని షమీ ట్వీట్ చేశాడు. మహమ్మద్ షమీని సన్రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.

## పేలవ ఫామ్‌పై రవిశాస్త్రి ప్రశ్న.. విరాట్ కోహ్లీ సమాధానం

● అంచనాలపై తాను దృష్టిపెడితే జట్టుకు అవసరమైన ప్రదర్శన చేయలేమన్న విరాట్ ● సొంత గేమ్ ప్లాన్ ప్రకారం ఆడతానని వెల్లడి ● బాక్సింగ్ డే టెస్టులో సమష్టిగా ఆడతామని వ్యాఖ్య

బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్థాయికి తగ్గట్టు రాణించలేకపోతున్నాడు. పెర్త్ టెస్టులో అజేయ సెంచరీ మినహాయిస్తే ఈ సిరీస్‌లోని మిగతా ఇన్నింగ్స్‌లలో 7, 11, 3 మాత్రమే పరుగులు చేశాడు. అంచనాలు అందుకోలేకపోతుండడంపై దిగ్గజ మాజీ క్రికెటర్ రవిశాస్త్రి ప్రశ్నించగా విరాట్ కోహ్లీ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చాడు. గత రెండు మూడు ఇన్నింగ్స్‌లో తాను ఆశించిన విధంగా ఆడలేదని, టెస్టు క్రికెట్‌లో ఎదురయ్యే సవాలు ఇదేనని చెప్పాడు.
అంచనాలపై దృష్టి పెట్టడం మొదలుపెడితే ఆడాల్సిన ఆటకు దూరమవుతామని కోహ్లీ వ్యాఖ్యానించాడు. " కాబట్టి, నేను నా వద్ద ఉన్న గేమ్ ప్లాన్ ప్రకారం ఆడతాను. నా విధానంలో ఆట పరిస్థితిని అర్థం చేసుకొని చాలా క్రమశిక్షణతో ఆడాలి. చాలా ఏళ్లుగా నన్ను విజయవంతం చేసింది ఈ విధానమే. జట్టుకు నా నుంచి ఏం అవసరమో దానిపైనే నేను దృష్టి పెడతాను" అని విరాట్ కోహ్లీ చెప్పాడు. "నేను ముందుగానే ఔట్ అయితే పరిస్థితి వేరుగా ఉంటుంది. చక్కటి భాగస్వామ్యాలు నెలకొల్పితే జట్టుకు ఉపయోగకరంగా మారుతుంది. కాబట్టి, మ్యాచ్ పరిస్థితులను అర్థం చేసుకొని సొంత గేమ్ ప్లాన్ రూపొందించుకోవాలని నేను భావిస్తున్నాను" అని విరాట్ వివరించాడు. ఆస్ట్రేలియాలో తన మునుపటి పర్యటనలతో పోలిస్తే ప్రస్తుతం పిచ్‌లు సజీవంగా మారాయని, విభిన్న పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుంది కాబట్టి ఆటలో వేరే విధానాన్ని అనుసరించాలని కోహ్లీ చెప్పాడు. బ్యాటర్లు వీలైనన్ని ఎక్కువ బంతులు ఎదుర్కోవాలని చెప్పాడు. ఇక, బాక్సింగ్ డే టెస్ట్‌లో జట్టుగా రాణించబోతున్నామని విరాట్ తెలిపాడు.



## బాక్సింగ్ డే టెస్టులో భారత్ గెలవాలంటే..?




ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టీమిండియా శుభారంభం అందుకోలేకపోయింది. ఆస్ట్రేలియా అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగడంతో ఆ జట్టుకు అదిరిపోయే ఆరంభం దక్కింది. టీమిండియా బౌలర్లను చెడుగుడు ఆడిన సామ్ కోన్‌స్టాస్ తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించాడు. దాంతో తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. కీలక భాగస్వామ్యాలను నమోదు చేయడంతో తొలి రోజు ఆటలో ఆసీస్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లలో 6 వికెట్లకు 311 పరుగుల భారీ స్కోర్ చేసింది. సామ్ కోన్‌స్టాస్‌తో పాటు టాప్–4 బ్యాటర్లు ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), మార్నస్ లబుషేన్(145 బంతుల్లో 7 ఫోర్లతో 72), స్టీవ్ స్మిత్(111 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 68 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు తీయగా .. ఆకాశ్ దీప్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌పై టీమిండియా పట్టు బిగించాలన్నా.. విజయం సాధించాలన్నా రెండో రోజు ఆటలో మూడు పనులు చేయాలి.

**1. ఆకాశ్‌దీప్‌కు కొత్త బంతి..**

యువ పేసర్ ఆకాశ్ దీప్‌ను కొత్త బంతితో ఎక్కువగా బౌలింగ్ చేయించాలి. కొత్త బంతితో స్వింగ్ రాబడుతూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టడం ఆకాశ్ దీప్ స్పెషాలిటీ. తొలి రోజు ఆటలో రోహిత్ శర్మ.. అతనికి కొత్త బంతి ఇవ్వకుండా ఘోర తప్పిదం చేశాడు. అతనికి బదులుగా సిరాజ్‌కు బంతినివ్వవగా.. అతను వికెట్లు తీయలేకపోయాడు. రెండో కొత్త బంతిని అందుకున్న ఆకాశ్ దీప్ నిలకడగా ఆడుతున్న అలెక్స్ క్యారీని పెవిలియన్ చేర్చాడు. రెండో రోజు ఆట ఆరంభంలోనూ ఓవైపు ఆకాశ్ దీప్.. మరోవైపు బుమ్రాతో ఎక్కువ సేపు బౌలింగ్ చేయించాలి.

**2. స్మిత్‌ను త్వరగా ఔట్ చేయాలి..**

68 పరుగులతో క్రీజులో ఉన్న స్టీవ్ స్మిత్‌ను భారత బౌలర్లు వీలైనంత త్వరగా ఔట్ చేయాలి. స్మిత్ సెంచరీ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తాడు. కాబట్టి అతన్ని వీలైనంత త్వరగా ఔట్ చేయాలి. రెండో రోజు ఆరంభంలోనే పెవిలియన్ చేర్చాలి. స్మిత్ కుదురుకుంటే మాత్రం ఆసీస్‌కు భారీ స్కోర్ అందిస్తాడు. అతన్ని త్వరగా ఔట్ చేస్తేనే ఆసీస్ 350–375 స్కోర్‌కు పరిమితమవుతోంది. ఒకవేళ స్మిత్ సెంచరీ చేస్తే మాత్రం 400 పరుగుల భారీ స్కోర్ చేస్తోంది. అప్పుడు టీమిండియాకు విజయవకాశాలు దక్కుతాయి.

**3. జాగ్రత్తగా ఆడాలి..**

భారత బ్యాటర్లు తమ ఇన్నింగ్స్‌ను జాగ్రత్తగా ప్రారంభించాలి. ముఖ్యంగా షాట్ సెలెక్షన్ విషయంలో ఎమరపాటుతో ఉండాలి. నిర్లక్ష్యపు షాట్స్ ఆడితే ఘోర పరాభావం ఎదురవుతోంది. ముఖ్యంగా ఓపెనర్లు ఓపికగా బ్యాటింగ్ చేసి శుభారంభం అందించాలి. తర్వాత వచ్చే బ్యాటర్లపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో లబుషేన్, ఖవాజా ఔటైన తీరును భారత బ్యాటర్లు పరిశీలించాలి. ఆసీస్ తరహాలోనే భారత టాపార్డర్ చెలరేగితేనే ఈ మ్యాచ్ విన్నింగ్ రేసులో టీమిండియా నిలుస్తోంది.




## విరాట్ కోహ్లీపై ఐసీసీ కఠిన చర్యలు!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మ్యాచ్ రిఫరీ కఠిన చర్యలు తీసుకున్నారు. ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించాడనే కారణంతో అతని మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించడంతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించారు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో విరాట్ కోహ్లీ సహనం కోల్పోయిన విషయంతెలిసిందే. ఆసీస్ అరంగేట్ర ప్లేయర్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగడంతో విరాట్ కోహ్లీ ఆగ్రహానికి గురయ్యాడు. దాంతో ఈ 19 ఏళ్ల కుర్రాడినే కవ్వించే ప్రయత్నం చేశాడు. తనకు ఎదురుగా నడిచిన సామ్ కోన్‌స్టాస్ భుజాన్ని కోహ్లీ బలంగా ఢీకొట్టాడు. అనంతరం అతనితో వాగ్వాదానికి దిగాడు. ఉస్మాన్ ఖవాజా, అంపైర్లు జోక్యం చేసుకొని ఇద్దర్ని వారించారు. ఈ ఘటన ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 10వ ఓవర్ అనంతరం చోటు చేసుకుంది. ఈ ఓవర్ పూర్తయిన అనంతరం సామ్ కోన్‌స్టాస్ మరో ఎండ్ వైపు నడుస్తుండగా.. కోహ్లీ డ్యాష్ ఇచ్చాడు.

కోహ్లీ కవ్వింపులకు ఏమాత్రం సహనం కోల్పోని సామ్ కోన్‌స్టాస్ బ్యాట్‌తోనే బదులిచ్చాడు. బుమ్రా వేసిన ఆ మరుసటి 11వ ఓవర్‌లో కోన్‌స్టాస్ వరుసగా 4, 0, 2, 6, 4, 2 బాది 18 పరుగులు పిండుకున్నాడు. 19 ఏళ్ల అరంగేట్ర ఆటగాడి పట్ల కోహ్లీ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లు విరాట్ కోహ్లీ తీరును తప్పుబట్టారు. కోహ్లీ ఉద్దేశపూర్వకంగానే సామ్ కోన్‌స్టాస్‌ను ఢీ కొట్టాడని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అన్నాడు. ఈ ఘటనపై మ్యాచ్ రిఫరీ కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ ఘటన నేపథ్యంలో విరాట్ కోహ్లీపై ఓ మ్యాచ్ నిషేధం పడుతుందని కూడా జోరుగా చర్చ సాగింది. కానీ అంపైర్ల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన మ్యాచ్ రిఫరీ.. ఐసీసీ నిబంధనల ప్రకారం లెవల్–1 నేరంగా పరిగణించి 20 శాతం మ్యాచ్ ఫీజు కోతతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించాడు. 24 నెలల కాలంలో ఏ ఆటగాడైన నాలుగు డీమెరిట్ పాయింట్స్ పొందితే ఒక టెస్ట్ మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధిస్తారు. అయితే విరాట్ కోహ్లీ ఖాతాలో ఒక్క డీమెరిట్ పాయింట్ కూడా లేదు. రాబోయే రెండేళ్లలో కోహ్లీ మరో డీ మెరిట్ పాయింట్స్ పొందితే ఓ మ్యాచ్ నిషేధం ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## కోన్ స్టాస్ చిక్కుల్లో పడ్డాడు




మెల్ బోర్న్‌లో భారత్–ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో తొలిరోజే సంచలన పరిణామాలు చోటు చేసుకున్నాయి. సాధారణంగా ఏ దేశంతో జరిగే టెస్టు మ్యాచ్ అయినా నోటికి పనిచెప్పడం ఆస్ట్రేలియన్లకు అలవాటు. అయితే ఇవాళ మాత్రం కంగారూలను ముందే కంగారు పెడదామని అనుకున్నాడో ఏమో.. కింగ్ కొహ్లీ తొలి అడుగు వేశాడు. ఆస్ట్రేలియా యువ సంచలనం, ఈ టెస్టుతో అరంగేట్రం చేసిన సామ్ కోన్ స్టాస్ ను మ్యాచ్ మధ్యలో వెళ్తూ ఢీకొట్టాడు. దీంతో కొహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించడంతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించారు. అదే సమయంలో కొహ్లీ ఢీకొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ సామ్ కోన్ స్టాస్ కూడా చిక్కుల్లో పడ్డాడు. అయితే ఈ ఘటనలో మాత్రం కాదు. ఈ మ్యాచ్ లో అరంగేట్రం చేసినా బుమ్రా, సిరాజ్ వంటి మేటి భారత బౌలర్లను ఎదుర్కొని 65 బంతుల్లోనే కోన్ స్టాస్ 60 పరుగులు బాదాడు. ఆ తర్వాత బౌలింగ్ కు దిగిన స్పిన్నర్ జడేజా అతన్ని పెవిలియన్ కు పంపాడు. అలా అవుటైన వెంటనే కోన్ స్టాస్ డ్రెస్సింగ్ రూమ్ కు తిరిగి వచ్చేశాడు. ఆ తర్వాత మ్యాచ్ అధికారిక బ్రాడ్ కాస్టర్లతో ఛాటింగ్ లో పాల్గొన్నాడు. అక్కడితో ఆగకుండా టీనేజర్ జీ పేరుతో ఏర్పాటు చేసిన ప్రాంతంలో అభిమానులతో సెల్ఫీలు దిగాడు. ఇదే ఇప్పుడు కోన్ స్టాస్ ను ఇబ్బందుల్లోకి నెట్టేలా ఉంది.

ఐసీసీ రూల్స్ ప్రకారం ఏ ఆటగాడు లేదా మ్యాచ్ అధికారి తగిన అనుమతి లేకుండా తాము ఉండాల్సిన ప్రాంతం నుంచి బయటికి వెళ్లకూడదు. అంతేకాదు ఏదైనా మొబైల్ పరికరాలు , ఇంటర్నెట్‌కు కనెక్ట్ చేయబడిన పరికరాల్ని కూడా వాడకూడదు. వీటిని ఉల్లంఘిస్తే నిబంధనల ఉల్లంఘన కింద జరిమానా విధింపు, మ్యాచ్ లు ఆడకుండా నిషేధాలు విధించే అవకాశాలు కూడా ఉంటాయి. మరి దీనిపై ఐసీసీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## నమన్ ఓఝా తండ్రికి జైలు



బేతుల్ (మధ్యప్రదేశ్): బ్యాంకును మోసం చేసిన కేసులో భారత జట్టు మాజీ క్రికెటర్ నమన్ ఓఝా తండ్రి వినయ్ ఓఝాకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష పడింది. 2013లో మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లా కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖకు వినయ్ ఓఝా మేనేజర్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో ఏజెంట్ల ద్వారా బ్యాంకులో నకిలీ ఖాతాలు తెరిచి రూ.1.25 కోట్లమేర అవినీతికి పాల్పడ్డారు. ఈకేసులో వినయ్ ఓఝాకు ఏడేళ్ల జైలు శిక్షతోపాటు రూ. ఏడు లక్షలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే కేసులో మరో ముగ్గురికి కూడా జైలు శిక్ష, జరిమానా విధించారు.




### మెల్ బోర్న్ టెస్ట్ మొదటి రోజు

## అర గంట పొడిగింపు..

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఇండియా, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం అయింది. మొదటి రోజు ఆట ఉత్కంఠభరితంగా జరిగింది. ఆస్ట్రేలియా బ్యాటింగ్ పటిష్టంగా ప్రారంభమైంది. ఓపెనర్లు దాటిగా ఆడారు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 6 వికెట్లు కోల్పోయి 311 పరుగులు చేసింది. జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టగా.. ఆకాశ్ దీప్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఒక్కో వికెట్ తీశారు. ప్రస్తుతం స్టీవ్ స్మిత్ 68 పరుగులు, ప్యాట్ కమ్మిన్స్ 8 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు. మొదటి మ్యాచ్ ఆడుతున్న సామ్ కొన్ స్టాస్ 60 పరుగులు చేయగా.. ఖవాజా 57 పరుగులు, లబ్ షంగే 72 పరుగులు చేశారు. అయితే మొదటి రోజు ఆటను అరగంట పాటు పొడిగించారు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా బాక్సింగ్ డే టెస్ట్ ఉదయం 5 గంటలకు ప్రారంభమైంది. నిర్ణీత 90 ఓవర్లు వేయాల్సి ఉండగా వేయలేదు. దీంతో 90 ఓవర్లు పూర్తి చేయడానికి అదనంగా 30 నిమిషాలు పొడిగించారు. 90 ఓవర్లు సమయానికి పూర్తి కానప్పుడు ఇది ప్రామాణిక పద్ధతి అని చెబుతున్నారు. వర్షం లేదా ఏదైనా ఇతర అంతరాయాలు ఏర్పడినప్పుడు కూడా మ్యాచ్ సమయాన్ని పొడిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగో టెస్ట్ మొదటి సెషన్ ఉదయం 5:00 గంటలకు ప్రారంభమై 7 గంటల వరకు కొనసాగుతోంది. 7 గంటల నుంచి 7:40 భోజన సమయం ఉంటుంది. రెండవ సెషన్ 7:40 గంటల నుంచి 9:40 వరకు ఉంటుంది. 9:40 నుంచి 10 గంటల వరకు టీ బ్రేక్ ఉంటుంది. మూడో సెషన్ 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతుంది. కాగా ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ విషయం చర్చనీయాంశంగా మారింది. అతని ప్రవర్తనకు అందరు నిషేధం విధిస్తారని భావించారు. కానీ మ్యాచ్ ఫీజ్ లో 20 శాతం కోత విధించింది. ఆస్ట్రేలియా ఓపెనర్ సామ్ కోన్‌స్టాస్ కోహ్లీ డ్యాష్ ఇవ్వడం పై విమర్శలు వస్తున్నాయి. కోహ్లీ కావాలనే సామ్ కోన్‌స్టాస్‌ను ఢీ కొట్టాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఆరోపించారు. కోహ్లీపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా..

● అనిల్ కుంబ్లే ఆల్‌టైమ్ రికార్డ్ సమం



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. మెల్ బోర్న్ క్రికెట్ స్టేడియంలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే ఆల్‌టైమ్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో బుమ్రా మూడు వికెట్లు తీసాడు. అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్ ధాటికి ఆరంభంలో బుమ్రా తడబడ్డాడు. అతని ధాటికి మూడేళ్ల తర్వాత టెస్ట్‌ల్లో సిక్సర్ సమర్పించుకున్నాడు. దాదాపు 4,483 బంతుల తర్వాత బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ నమోదైంది. చివరి సారిగా 2021లో బుమ్రా సిక్సర్ ఇచ్చాడు. సామ్ కోన్‌స్టాస్ విధ్వంసకర బ్యాటింగ్‌తో తొలి 6 ఓవర్లలోనే బుమ్రా 38 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత పుంజుకున్న బుమ్రా.. కీలక భాగస్వామ్యాలను విడదీసాడు. ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), ట్రావిస్ హెడ్(0), మిచెల్ మార్ష్(4)లను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. ముఖ్యంగా ట్రావిస్ హెడ్(0)ను బుమ్రా డకౌట్ చేసిన విధానం ఈ సిరీస్‌కే హైలైట్‌గా నిలిచింది. స్టన్నింగ్ ఇన్ స్వింగర్‌తో ట్రావిస్ హెడ్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆఫ్ సైడ్ వెళ్తుందని భావించిన ట్రావిస్ ఆ బంతి వదిలేయగా.. లోపలికి స్వింగ్ అయిన బంతి ఆఫ్ స్టంప్ బెయిల్స్‌ను కిందపడేసింది. మెల్ బోర్న్ క్రికెట్ స్టేడియంలో బుమ్రా తాజా మ్యాచ్‌తో కలుపుకొని మూడు టెస్ట్‌లు ఆడాడు. మొత్తం ఐదు ఇన్నింగ్స్‌ల్లో 18 వికెట్లు పడగొట్టాడు. అనిల్ కుంబ్లే మూడు టెస్ట్‌లు, 6 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. ఆ తర్వాత రవిచంద్రన్ అశ్విన్(3 మ్యాచ్‌లు, 6 ఇన్నింగ్స్‌ల్లో 14), కపిల్ దేవ్(3 మ్యాచ్‌లు, 6 ఇన్నింగ్స్‌లు 14 వికెట్లు), ఉమేశ్ యాదవ్(3 మ్యాచ్‌లు, 6 ఇన్నింగ్స్‌లు 13 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ప్రస్తుతం ఈ జాబితాలో ఉన్న ఆటగాళ్లంతా భారత జట్టుకు దూరంగా ఉన్నారు. బుమ్రా ఈ రికార్డ్‌ను మరింత పదిలం చేసుకునే ఛాన్స్ ఉంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లలో 6 వికెట్లకు 311 పరుగుల భారీ స్కోర్ చేసింది. అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), మార్నస్ లబుషేన్(145 బంతుల్లో 7 ఫోర్లతో 72), స్టీవ్ స్మిత్(111 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 68 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు.. ఆకాశ్ దీప్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ పడగొట్టారు.

## మనూ భాకర్‌కు ఖేల్‌రత్న?

● జాబితాలో చేర్చనున్న క్రీడా శాఖ



న్యూఢిల్లీ: ఈ ఏడాది ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు జాబితాలో స్టార్ షూటర్ మనూ భాకర్ పేరు లేకపోవడం పెద్ద వివాదం సృష్టించింది. ఈ నేపథ్యంలో కేంద్ర క్రీడా శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్టు తెలిసింది. ఖేల్‌రత్న పురస్కారాల నామినేటెడ్ జాబితాలో మనూ భాకర్ పేరు చేర్చనున్నట్టు ఆ శాఖ వర్గాలు బుధవారం వెల్లడించాయి. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ రామసుబ్రమణియన్ నేతృత్వంలోని 12 మంది సభ్యుల కమిటీ క్రీడా అవార్డులకు అథ్లెట్లను ఎంపిక చేయనుంది. ఇక ఈసారి ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుకు పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారిస్ పారా ఒలింపిక్స్ హైజంపలో స్వర్ణం నెగ్గిన ప్రవీణ్ కుమార్ తదితరుల పేర్లను సిఫారసు చేశారు.

## నా రిటైర్మెంట్‌కు ఎవరూ కారణం కాదు : అశ్విన్



సీనియర్ స్పిన్నర్, పదేళ్లకు పైగా టెస్ట్‌ల్లో టీమిండియాకు కీలక బౌలర్‌గా నిలిచిన రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ మధ్యలోనే అశ్విన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. గబ్బా టెస్ట్ డ్రాగా ముగిసిన తర్వాత అశ్విన్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. ఘనమైన వీడ్కోలు లేకుండానే నిష్క్రమించాడు. అశ్విన్ అంత హఠాత్తుగా రిటైర్మెంట్ నిర్ణయం తీసుకోవడం వెనుక ఏదో కారణం ఉందని చాలా మంది అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అశ్విన్ తన స్పందనను తెలియజేశాడు.

## టీమిండియా కొంపముంచిన అరంగేట్ర ప్లేయర్.. ఆస్ట్రేలియా భారీ స్కోర్

భారత్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ దిశగా సాగుతోంది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన ఈ బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆసీస్ టాప్–4 బ్యాటర్లు హాఫ్ సెంచరీలతో రాణించారు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 86 ఓవర్లలో 6 వికెట్లకు 311 పరుగుల భారీ స్కోర్ చేసింది. అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), మార్నస్ లబుషేన్(145 బంతుల్లో 7 ఫోర్లతో 72), స్టీవ్ స్మిత్(111 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 68 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే మూడు వికెట్లు తీయగా.. ఆకాశ్ దీప్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ పడగొట్టారు.

**సామ్‌ఆకోన్‌స్టాస్ విధ్వంసం..**

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్ అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. కెరీర్‌లో ఫస్ట్ మ్యాచ్ ఆడుతున్నామనే బెరుకు లేకుండా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను టార్గెట్ చేసిన సామ్ కోన్‌స్టాస్..అతనిపై బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అతని ధాటికి మూడేళ్ల తర్వాత బుమ్రా టెస్ట్‌ల్లో సిక్స్ సమర్పించుకున్నాడు.

**తేలిపోయిన బుమ్రా :** ఎన్నడూ లేని విధంగా తొలి 6 ఓవర్లలోనే 38 పరుగులు ఇచ్చుకున్నాడు. ఈ క్రమంలో సామ్ కోన్‌స్టాస్ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. పేసర్లను అలవోకగా ఆడుతున్న సామ్ కోన్‌స్టాస్‌ను కట్టడి చేసేందుకు కెప్టెన్ రోహిత్ శర్మ స్పిన్నర్ రవీంద్ర జడేజాను బరిలోకి దించాడు. అతను అద్భుతమైన బంతితో కోన్‌స్టాస్‌ను ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 89 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్‌తో కలిసి ఉస్మాన్ ఖవాజా ఆచితూచి ఆడాడు. దాంతో ఆస్ట్రేలియా 112/1 స్కోర్‌తో లంచ్ బ్రేక్ వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే ఉస్మాన్ ఖవాజా 101 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రెండో వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసిన ఈ జోడీని జస్‌ప్రీత్ బుమ్రా విడదీసాడు. ఉస్మాన్ ఖవాజాను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి స్టీవ్ స్మిత్ రాగా.. లబుషేన్ అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌తో పరుగులు చేశాడు. దాంతో ఆస్ట్రేలియా 176/2 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో మరింత సాధికారికంగా ఆడిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. లబుషేన్ 114 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. స్మిత్ 71 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. సెంచరీ దిశగా సాగిన లబుషేన్‌ను వాషింగ్టన్ సుందర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 83 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన ట్రావిస్ హెడ్‌ను జస్‌ప్రీత్ బుమ్రా స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు.



# 'సంక్రాంతికి' వెంకీ గాత్రం

విక్టరీ వెంకటేష్ 'గురు' సినిమాలో తన ఎనర్జిటిక్ వోకల్స్ తో పాడిన జింగిడి జింగిడి సాంగ్ చార్ట్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి సింగర్‌గా అలరించబోతున్నారు వెంకటేష్. ఈ సారి, సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానున్న తన మోస్ట్ అవైటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' లోని ట్రాక్‌కి తన వాయిస్‌ని అందిస్తున్నారు. రీసెంట్‌గా బిహైండ్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి, హీరో వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, నిర్మాత శిరీష్, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ ఎక్సయిటింగ్ డెవలప్మెంట్ ని రివిల్ చేశారు. మొదట్లో ఈ సినిమా స్పెషల్ ఫెస్టివల్ ట్రాక్ కోసం ప్రముఖ బాలీవుడ్ సింగర్‌ని తీసుకురావాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేశారు. అయితే వెంకటేష్ తనకు అలవాటైన చార్మ్‌తో ఆ పాటను తానే పాడాలనే కోరికను వ్యక్తం చేశారు. వెంకటేష్ ఉత్సాహంగా అవకాశాన్ని కోరడం, అనిల్ రావిపూడి అంగీకరించడం వీడియోలో ఇంట్రస్టింగ్‌గా ప్రజెంట్ చేశారు.

'సంక్రాంతికి వస్తున్నాం'లోని ఈ వైబ్రెంట్ ఫెస్టివల్ ట్రాక్ ప్రస్తుతం RFCలో చిత్రీకరణ జరుగుతోంది. ఈ చిత్రంలోని మొదటి రెండు పాటలు వైరల్ హిట్స్ గా నిలిచి ఇప్పటికే ప్రేక్షకులను అలరించాయి, ఇప్పుడు సంక్రాంతి స్పెషల్ సాంగ్ కోసం క్యూరియాసిటీ మరింత పెరిగింది. ఈ హై ఎనర్జీ పాటకు భాను మాస్టర్ కొరియోగ్రాఫర్. వెంకటేష్ ఎక్స్ పోలీసు ఆఫీసర్‌గా, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి అతని ఎక్స్ లవర్‌గా నటిస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందించగా, ఎ.ఎస్.ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను పర్యవేక్షిస్తున్నారు.

## సూర్య సినిమా

# ఫిబ్రవరి 28 'శబ్దం'



'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళ గన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జీ ఫిల్మ్స్ శివ, ఆల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుం డగా, ఎస్ బానుప్రియ శివ సహనిర్మాత. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 28, 2025న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ హీరో ఆది పినిశెట్టి ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. ఈ చిత్రాన్ని ముంబయి, మున్నార్, చెన్నైలోని అనేక ప్రదేశాలలో చిత్రీకరించారు. కేవలం ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసమే 2 కోట్ల రూపాయల బడ్జెట్‌తో 120 ఏళ్ల నాటి లైబ్రరీ సెట్‌ను నిర్మించారు. సంగీత దర్శకుడు థమన్ సినిమా కోసం ప్రత్యేకమైన సౌండ్ ఎఫెక్ట్స్ ,ఆర్ఆర్ చేయడానికి హంగేరీకి వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు.

# "అనగనగా ఒక రాజు" ప్రీ వెడ్డింగ్ టీజర్



యువ సంచలనం నవీన్ పొలిశెట్టి మూడు వరుస ఘన విజయాలతో తెలుగునాట ఎంతో పేరు సంపాదించుకున్నారు. అనతికాలంలోనే అన్ని వర్గాల ప్రేక్షకుల మనసు గెలిచిన కథానాయకుడిగా నిలిచారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న యంగ్ స్టార్ లలో నవీన్ ఒకరు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆయన సంవత్సరం పాటు నటనకు దూరమయ్యారు. ఇప్పుడు పూర్తిగా కోలుకొని, తన నూతన చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. నవీన్ పొలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌ను నిర్మాతలు ఆవిష్కరించారు. నవీన్ పొలిశెట్టి మాదిరిగానే ఈ వీడియో ఎంతో ప్రత్యేకంగా మరియు పూర్తి వినోదాత్మకంగా ఉంది. ప్రీ వెడ్డింగ్ వీడియోలో నవీన్ పొలిశెట్టి పోషించిన రాజు పాత్ర తన వివాహానికి సిద్ధమవుతున్నట్లు చూపించారు. రాజు గారి పెళ్ళి అంటే ఎలా ఉండాలి? అంటూ భోజనాల దగ్గర చమ్మక్ చంద్ర చేసిన హడావుడి నవ్వులు పూయించింది.

# దూరదర్శిని చూసిన అందరూ ఇది నా కథ అనుకుంటారు

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శిని'. 'కలిపింది ఇద్దరిని' అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమ కథగా రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను గురువారం ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సువిక్షిత్ మాట్లాడుతూ " 1990వ నేపథ్యంలో నడిచే కథ. అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటు లతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది.



# 'మన సినిమా - ఫస్ట్ రీల్'

## ఇదొక నవల లాంటి సినీ చరిత్ర!



'ఒక రచయిత పీహెడ్‌డీ గ్రంథం రాస్తే ఎలా ఉంటుందో... 'మన సినిమా - ఫస్ట్ రీల్' పుస్తకం అలా ఉంది. నా దృష్టిలో జయదేవ కాలమిస్ట్, జర్నలిస్ట్ మాత్రం కాదు. అంతకు మించిన వాడు. కచ్చితంగా రచయితకు ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నవాడు. ఒక విషయాన్ని చాలా ఆథెంటిక్‌గా చెప్పగలడు. 'ఫస్ట్ రీల్'లో తెలుగు టాకీ తాలూకా కథ చెప్పాడు. ఇదొక నవల లాంటి పుస్తకం. సినిమా మీద ప్రేమ ఉన్న వ్యక్తి పుస్తకం రాస్తే ఎంత ప్రామాణికంగా ఉంటుందో ప్రూవ్ చేశాడు. జయదేవ సినిమా రచయిత అయ్యేలోపు మరిన్ని పుస్తకాలు రాయాలని కోరుకుంటు న్నాను" అని ప్రముఖ దర్శకుడు - రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. తొలి పూర్తి తెలుగు టాకీ 'భక్త ప్రహ్లాద' సరైన విడుదల తేదీని తన పరిశో ధనలో వెలికి తీసిన ప్రముఖ జర్నలిస్టు - రచయిత, ఉత్తమ 'సినీ విమర్శకుని'గా నంది పురస్కార గ్రహీత డాక్టర్ రెంటాల జయదేవ పాతికేళ్ల సినీ పరిశోధనకు అక్షర రూపం 'మన సినిమా... ఫస్ట్ రీల్'. దక్షిణ భారత సినిమా చరిత్రను సమగ్రంగా పాఠకు లకు అందిస్తున్న గ్రంథం ఇది. ఎమెస్కో పబ్లికేషన్స్ ప్రచురించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లోని బోయి విజయ భారతి వేదికపై జరిగింది. ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ పుస్త కాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్యకు, మలి ప్రతిని సభాధ్యక్షత వహించిన 'ఎమెస్కో' విజయ్ కుమార్‌కు అందజే శారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాష - సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, జయదేవకు జర్నలిజంలో పాఠాలు చెప్పిన గురువు ఆచార్య డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ కవి - విమర్శకులు అఫ్సర్, రచ యిత్రి కల్పనా రెంటాల, దర్శకులు దశరథ్, సీనియర్ జర్నలిస్ట్ ఇం దిరా పరిమి తదిత రులు పాల్గొన్నారు. త్రివిక్రమ్ చేతుల మీదుగా 'మన సినిమా... ఫస్ట్ రీల్' పుస్తకం అందుకున్నారు. పుస్తకావిష్కరణ తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..."నేను సినిమాలకు రాస్తూ, దర్శకు డిని అయ్యే సన్నాహాల్లోఉన్న రోజుల్లో మద్రాసులో రెంటాల జయదేవ పరిచయం అయ్యారు. ఆ టైంలో ఆయన 'ఇండియా టుడే' మ్యాగజైన్ లో పని చేసేవారు. అందులో ఆయన రాసే ప్రత్యేక సినిమా వ్యాసాలు, సమీక్షలు, ముఖచిత్ర కథనాలు, కాలమ్స్ చూసి 'ఇతను ఎవరో బాగా రాస్తున్నారు' అని ఇష్టం ఉండేది.

# బెస్ట్ సాంగ్స్ ఆఫ్ ది ఇయర్

**గడిచిన ఏడాది కాలంలో సంగీత ప్రియులను అలరించిన తెలుగు సినిమా పాటలు చాలానే ఉన్నాయి. సంవత్సరం చివరకు వచ్చేశాం. మరో ఐదు రోజుల్లో మనం కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టబోతున్నాం. గడిచిన ఏడాది కాలంలో సంగీత ప్రియులను అలరించిన తెలుగు సినిమా పాటలు చాలానే ఉన్నాయి. కొన్ని సాంగ్స్ సినిమా రిలీజ్ అవ్వకముందే ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటే, మరికొన్ని పాటలు మాత్రం సినిమా విడుదలైన తర్వాత జనాల్లోకి బాగా వెళ్లాయి.**




సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో వైరల్ అయిన డ్యూయెట్స్ కొన్నుంటే, నెట్టింట దుమ్ము రేపిన డ్యాన్స్ నంబర్స్ ఇంకొన్ని ఉన్నాయి. ఓవరాల్ గా బెస్ట్ సాంగ్స్ ఆఫ్ ది ఇయర్ ఏవో ఇప్పుడు చూద్దాం.''గుంటూరు కారం" సినిమాలోని చార్ట్ బస్టర్ సాంగ్స్‌తో ఈ ఏడాది మ్యూజికల్ సెలబ్రేషన్స్ స్టార్ట్ అయ్యాయి. థమన్ స్వరపరిచిన 'దమ్ మసాలా బిర్యానీ', 'కుర్చీ మడతపెట్టి', 'మావా ఎంతైనా' పాటలు శ్రోతలను విపరీతంగా అలరించాయి. థియేటర్లతో పాటుగా సోషల్ మీడియాని షేక్ చేశాయి. పార్టీలలో, పెళ్లిళ్లలో, కాలేజ్ ఈవెంట్స్, ఊరేగింపులలో ఎక్కడ చూసినా ఈ పాటలే వినిపించాయి. ఇందులో మహేష్ బాబు గతంలో ఎన్నడూ లేని విధంగా స్టెప్పులు ఇరగదీయడం ఫ్యాన్స్ కు కనుల పండుగలా అనిపించింది. సినిమా ఓటీటీలో విడుదలైన తర్వాత పాటలు సంచలనం సృష్టించాయి. ముఖ్యంగా 'కుర్చీ మడతపెట్టి' సాంగ్ అన్ని మ్యూజిక్ ప్లాట్ ఫార్మ్స్ ని బ్లాస్ట్ చేసింది. "దేవర" పార్ట్-1 సినిమా కోసం అనిరుధ్ కంపోజ్ చేసిన పాటలు ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. 'ఫియర్ సాంగ్', 'చుట్టమల్లే', 'ఆయుధ పూజ', 'దావుడి'.. ఇలా నాలుగు పాటలూ వేటికవే ప్రత్యేకంగా నిలిచాయి. వాటిల్లో రెండు సాంగ్స్ లో ఎన్టీఆర్ డ్యాన్సులు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. 'చుట్టమల్లే' సాంగ్ మెలోడీ ఆఫ్ ది ఇయర్ అనిపించుకుంది. ఇక దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చిన "పుష్ప 2: ది రూల్" సినిమా నుంచి పాటలు కాస్త ఆలస్యంగా వచ్చినా, జనాల్లోకి తొందరగానే వెళ్లాయి. ముందుగా 'పుష్ప పుష్ప' సాంగ్ బాగా వైరల్ అయింది. ఆ తర్వాత వచ్చిన 'సూసేకి' లిరికల్ వీడియో కొన్నాళ్ళు ట్రెండింగ్ లో ఉంది. 'కిస్సిక్', 'పీలింగ్స్' సినిమాలు విడుదలైన తర్వాత పెద్ద హిట్టయ్యాయి. అలానే 'హను-మాన్' మూవీలోని 'పూలమ్మే పిల్ల' పాట బాగా పాపులర్ అయింది. 'ఓం భీమ్ బుష్' సినిమాలోని 'అణువణువూ'.. 'అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్' నుంచి వచ్చిన 'గుమ్మా' పాటలు మ్యూజికల్ ట్రీట్ ఇచ్చాయి. 'టిల్లు స్క్వేర్' మ్యూజిక్ ఆల్బమ్ మొత్తం సూపర్ హిట్ అయింది. 'టికెట్టే కొనకుండా', 'రాధిక', 'డీజే టిల్లు రీవ్యాప్' పాటలు యూత్ కి బాగా ఎక్కాయి. ఎక్కడ డీజే ప్లే చేసినా డీజే టిల్లు పాటలు ఉండాల్సిందే అనే రేంజ్ లో ట్రెండ్ అయ్యాయి. 'మిస్టర్ బచ్చన్' మూవీ డిజాస్టర్ గా మారినప్పటికీ, పాటలు మాత్రం మంచి హిట్టయ్యాయి. వాటిల్లో 'నల్లంచు తెల్లచీర' సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ అయింది. యువన్ శంకర్ రాజా చాలా కాలం తర్వాత తెలుగులో వర్క్ చేసిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలోని 'సుట్టంలా సూసి' సాంగ్ జనాలకి ఒక రేంజ్ లో నచ్చేసింది. 'ఊరు పేరు భైరవకోన' మూవీలోని 'నిజమేనే చెబుతున్నా' గీతం బాగా ఫేమస్ అయింది. 'డబుల్ ఇస్మార్ట్' సినిమాలోని 'స్టెప్పా మార్' సాంగ్ ఆడియన్స్ అందరితో స్టెప్పులేయించింది. 'జనక అయితే గనుక' చిత్రంలో 'నా ఫేవరేట్ నా పెళ్ళాం' పాట కూడా వైరల్ అయింది. వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే సినిమాల్లోని కొన్ని పాటలు కూడా ఈ ఏడాది జనాల్లోకి దూసుకెళ్లాయి. 'తండేల్' నుంచి వచ్చిన మెలోడియస్ 'బుజ్జితల్లి' పాటకు సంగీత ప్రియులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఇన్స్టాగ్రామ్ రీల్స్, వాట్సాప్ స్టేటస్‌లలో ఎక్కడ చూసినా ఈ పాటే కనిపిస్తోంది. ఇలా పైన చెప్పుకున్న పాటలు జియో సావన్, స్పూటిఫై, గానా, అమెజాన్ మ్యూజిక్, రేడియో ఛానల్స్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్స్ లో వైరల్ అయ్యాయి. ప్రేక్షకులను విపరీతంగా అలరించాయి. మరి వీటిల్లో మీకు ఏ పాట బాగా నచ్చింది.. 'సాంగ్ ఆఫ్ ది ఇయర్' ఏది?, బెస్ట్ డ్యాన్స్ నంబర్ ఆఫ్ ది ఇయర్, మెలోడీ ఆఫ్ ది ఇయర్, డ్యూయెట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ ఏదనేది కామెంట్ చేయండి.










PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.